దేశానికికే ఆదర్శంగా నిలుస్తున్న

## తెలంగాణ పథకాలు



మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి 2లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 35

సహర్

ఉ॥ 04 : 35




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం13, ఏప్రిల్, 2023 16 పేజీలు


# మొరానికి బదులు మట్టి



## మామూళ్ల మత్తులో అధికారులు

టేకుమట్ల, ప్రభాతవార్త
టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట నుండి కుందనపల్లి వరకు ఇటీవల కాలంలో తారు (డాంబర్) రోడ్డు నిర్మాణం నామమాత్రంగానే పూర్తి చేశారు. అట్టి రోడ్డుకు ఇరువైపులా గట్టి మొరంతో రోడ్డును పూర్తి చేయాల్సింది పోయి డంపింగ్ యార్డ్‌లో చెత్తాచెదారం, మట్టి పోస్తూ ఇరువైపులా చదును చేస్తూ రోడ్డు పనులను మమ అనిపిస్తున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

16లో..


# సౌకర్యాల లేమితో.. సతమతం

- ఎండ వేడిమికి ఇబ్బందులు పడుతున్న కూలీలు
- గ్రామాల్లో ముమ్మరంగా కొనసాగుతున్న పనులు

ఉపాధి హామీ పనుల వద్ద మౌలిక వసతులు లేకపోవడంతో కూలీలు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. పనులు జరిగే వద్ద టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో చెట్ల కింద కూలీలు కొంత సేపు తలదాచుకుని సేద తీరుతున్నారు. కూలీలు ఉదయం 8 గంటలకే ఉపాధి పనులకు వెళ్తున్నారు. టెంట్లు లేకపోవడం, మెడికల్ కిట్‌లు ఇవ్వకపోవడం, మంచి నీటి సౌకర్యం కల్పించకపోవడంతో కూలీలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఎండ వేడిమిని తట్టుకోలేక సమీపంలోని చెట్లను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా సర్కార్ స్పందించి పని ప్రదేశంలో వసతులు కల్పించాలని కూలీలు కోరుతున్నారు.

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

వివరాలు 2లో..






- 20మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా ఒకరికి పాజిటివ్
- భయాందోళనలో మున్సిపాలిటి ప్రజలు

# మరిపెడలో కరోనా కలకలం

మరిపెడ, ఏప్రిల్12, ప్రభాతవార్త
మండలంలోని వీరారం శివారు దంటకుంట తండాకు చెందిన టీఆర్‌ఎస్వీ నాయకులు భూక్య ప్రవీణ్‌నాయక్‌కు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు స్థానిక వైద్యాధికారి గుగులోతు రవి తెలిపారు. బుధవారం 20మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా అందులో ఒకరికి పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు పెర్కొన్నారు.

2లో..





# తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి ధ్రువీకరించాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్న అనంతరం ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటరు వివరాలను మరోసారి పరిశీలన చేసి ధ్రువీకరించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు.



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య 16లో..

# లక్ష్యానికి దూరంగా నిర్లక్ష్యంగా

- అవినీతికి అడ్డాగా మారిన పీఆర్ ఉపకార్యనిర్వాహక ఇంజనీరింగ్ కార్యాలయం...?
- ఇంజనీరింగ్ అధికారులతో అంటకాగుతున్న కిరణ్, రమణాకర్ ఎవరని ప్రజల ప్రశ్న ..?
- జిల్లా కలెక్టర్ ఆదేశాలు పాటించని అధికారులపై వేటు లేదా ..?
- అవినీతి రవికాంతుల కమిషన్ల మాయతో కేసీఆర్ లక్ష్యం నెరవేరేనా ..?
- పంచాయతీరాజ్ ఈఈ సాబ్ నాసిరకం నిర్మాణాలపై మౌనమేలా ...?

వివరాలు 2లో..

ఏటూరునాగారం / కన్నాయిగూడెం, ప్రభాతవార్త :
బంగారు తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలనే కృత నిశ్చయంతో మారుమూల పల్లెల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నారు.

# సౌకర్యాల లేమితో.. సతమతం

(మొదటి పేజీ తరువాయి..)

ఎండ తీవ్రత పెరుగుతుంది. మంచి నీళ్ల తాగి బాటిల్ అక్కడ పెట్టేలోపే గొంతు ఆరి తిరిగి దాహం వేస్తుంది. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పైపైకి పోతున్నాయి. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులు చేయాలంటే కూలీలు నానా అవస్థలు పడుతున్నారు. పనులు చేసే చోట సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శిస్తున్నారు. గ్రామాల్లో కూలీల వలసల నివారణకు గాను 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కూలీలకు ఉపాధి కల్పించేందుకు సంవత్సరంలో 100 రోజులు పనులు కల్పిస్తున్నారు. ఏప్రిల్ నెల నుండి కూలీల వేతనాలు కూడా పెంచారు. కానీ పనుల వద్ద మాత్రం సౌకర్యాలు కల్పించకపోవడంతో ఉపాధి కూలీలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. పనులకు ఉపయోగించే పారలు, గడ్డపారలు తదితర వస్తువులను పనులకు వెళ్లే కూలీలే తీసుకెళ్లి పనులు అవగానే తిరిగి ఇళ్లకు తెచ్చుకుంటున్నారు. అంతే కాకుండా పనుల వద్ద తగిన సౌకర్యాలు కల్పించకపోవడంతో అధికారులు విమర్శలపాలవుతున్నారు. మౌళిక వసతులు లేక ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. పనులు జరిగే వద్ద టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో చెట్ల కింద కూలీలు కొంత సేపు తలదాచుకుని సేద తీర్చుకుంటున్నారు. ఇళ్లల్లో పనులు పూర్తి చేసుకుని ఉదయం 8 గంటలకే ఉపాధి పనులకు వెళ్తున్నారు. టెంట్లు లేకపోవడం, మెడికల్ కిట్లు ఇవ్వకపోవడం, మంచి నీటి సౌకర్యం కల్పించకపోవడంతో కూలీలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఎండ వేడిమిని తట్టుకోలేక సమీపంలోని చెట్లను ఆశ్రయిస్తున్నారు. మంచి నీళ్లు కూడా కూలీలు ఇంటి వద్ద నుండి బాటిల్స్‌లో తెచ్చుకుని తాగుతున్నారు. టెంట్లు, మంచి నీళ్ల ఏర్పాటుకు నిధుల కొరతే కారణమని అధికారులు అంటున్నారు. కానీ కూలీలు పడుతున్న ఇబ్బందులు మాత్రం గుర్తించడం లేదు. జిల్లాలోని రెండు మాసాలుగా ఉపాధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఏప్రిల్, మే మాసాల్లో పనులు మరింత వేగవంతం కానున్నాయి. ఈ నేపథ్యంలో పనుల వద్ద సౌకర్యాలు కల్పించకపోవడం సరైంది కాదని కూలీలు అంటున్నారు. ఇదిలా ఉండగా పనులకు వచ్చే కూలీల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసేందుకు గాను నూతన సాంకేతిక పద్దతిని అవలంభిస్తున్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా పనులకు హాజరైన వారి వివరాలు పోర్టల్‌లో నమోదు చేస్తారు. వేతనాలు రూ. 257 నుండి రూ. 272లకు పెంచారు. పెంచిన రూ. 15 ఈ ఏప్రిల్ మాసం నుండి అమలు చేస్తున్నారు. పనుల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు మాత్రం అందుబాటులో ఉంచుతున్నారు. మెడికల్ కిట్లు మాత్రం అందజేయడం లేదని కూలీలు అంటున్నారు. ఎండలకు పని చేస్తున్న నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను మాత్రం అధికారులు అందుబాటులో ఉంచారు. ప్రస్తుతం గ్రామాల్లో కుంటలు, చెరువుల్లో పూడికతీత పనులు, హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీల నిర్వహణ, ఫీడర్ ఛానెల్ పనులు, రహదారులకు ఇరువైపులా కంపచెట్ల తొలగింపు, కందకాలు తవ్వడం తదితర పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. జాబ్‌కార్డు తీసుకున్న కూలీలంతా పనులకు వెళ్తూ ఎంత పని చేశారో ఎప్పటికప్పుడు మస్టర్లలో నమోదు చేయించుకుంటున్నారు. ఎండలు తీవ్రమవడంతో కూలీలు వ్యవసాయ పనులకు వెళ్లడం లేదు. ఉదయం వేళల్లోనే ఉపాధి పనులు పూర్తి చేసుకుని ఇంటి ముఖం పడుతున్నారు. ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి నియమించడంతో గ్రామాల్లో ఉపాధి పనులను మరింత వేగవంతం చేశారు. సౌకర్యాలను మాత్రం కల్పించకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అధికారులు స్పందించి టెంట్లు, మంచి నీరు, మెడికల్ కిట్‌లు తదితర మౌళిక సౌకర్యాలు కల్పించాలని పలువురు కూలీలు కోరుతున్నారు.

# మరిపెడలో కరోనా కలకలం..!

(మొదటి పేజీ తరువాయి..)

**-కరోనాతో అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ గుగులోతు రవినాయక్**

కరోనా బెడద ఇంకా తీరలేదని, దేశంలో ఒమిక్రాన్ వేరియంట్ వ్యాప్తి చెందుతుందని మరిపెడ వైద్యాధికారి గుగులోతు రవినాయక్ తెలిపారు. కరోనా మరోమారు విస్తరిస్తున్న వేళ అందరు అప్రమత్తంగా ఉండాలని, మాస్కులు ధరించాలని సూచించారు. ఈసారి వచ్చే వేరియంట్ అంత తీవ్రతరం కాకపోయినా దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి ప్రమాదం పొంచి ఉందని, ఎల్లవేళలా మాస్క్ ధరించడం ఆరోగ్యానికి శ్రేయస్కారం అన్నారు. ఈరోజు కరోనా పరీక్షలు నిర్వహించగా ఒకరికి నిర్ధారణ అయిందని, మరోకరికి ఆనవాళ్లు ఉండడంతో జాగ్రత్తగా ఉండాలని సూచించామన్నారు. ప్రజలందరు ఇమ్యునిటి పెంచుకునేలా ఆహార అలవాట్లు మార్చుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాలకు వచ్చినప్పుడు భౌతికదూరం పాటిస్తూ మాస్క్‌ధరించడం, శానిటైజర్స్ వాడటం వంటి ముందస్తు జాగ్రత్తలు తప్పక పాటించాలని సూచించారు.



# లక్ష్యానికి దూరంగా నిర్లక్ష్యంగా ..



(మొదటి పేజీ తరువాయి..)

పూర్తి ఏజెన్సీ ఆదివాసీ ప్రాంతమైన ములుగు జిల్లా ప్రత్యేక శ్రద్ధతో మారుమూల పల్లెలకు రహదారులు విస్తరింప చేయాలని రహదారుల నిర్మాణానికి కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. అయితే ఏటూరునాగారం మండల కేంద్రంలో ఉన్న ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయం, పంచాయతీరాజ్ సబ్ డివిజన్ ఏటూరునాగారం కేంద్రంగా పనిచేస్తున్న ఒక ఉన్నత ఉద్యోగి నిర్లక్ష్యపు పనితనానికి దర్పనంగా నిలుస్తున్న సంఘటన ఇది. తన శాఖ ఆధ్వర్యంలో జరిగే పనులకు తానే పెద్దదిక్కుగా ఉండి, ప్రతి పనిలో నాణ్యతకు రాజీ పడకుండా పనులు చేయాల్సిన ఆ అధికారే కమిషన్‌లకు మరిగి ప్రతి పనిలో నూటికి సుమారు 10 శాతం పైగా కమిషన్ రూపంలో దండుకుంటున్నాడని పలు ప్రజాసంఘాల ఆరోపిస్తున్నాయి. ఏళ్ల తరబడి ఇక్కడ తిష్ట వేసిన అధికారి కోట్ల రూపాయలు అక్రమాస్తులు కూడపెట్టినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయని ఈ అదికారి కమిషన్‌లు తీసుకునే విషయంలో చాలా స్ట్రిక్గా ఉంటారని, వారి కిందిస్థాయి సిబ్బంది అనటం .. ఆ అదికారికి కాసులపై ఉన్న కక్కుర్తి, అభిమానం ఎంతో తేటతెల్లమవుతుంది. తన సొంత కోటరీగా ఎటువంటి అర్హత లేని వ్యక్తులు కిరణ్, రమణాకర్‌లను ప్రైవేటు వర్క్ ఇన్స్‌పెక్టర్‌లుగా నియమించుకుని వారి ద్వారా పనులు చక్కబెడుతున్నారని ఉన్నత విద్యావంతులు అధికారుల తీరును విమర్శిస్తున్నారు. కాంట్రాక్ట్ దగ్గర కమిషన్‌ల రూపంలో దండుకున్న సొమ్ముతో కొంత వీరికి నెలవారీ జీతభత్యాలు కింద ఇస్తున్నారని సామాజిక స్పృహ కలిగిన యువత ఆరోపిస్తున్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కమిషన్‌ల కోసం కక్కుర్తి పడి కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నాసిరకం నిర్మాణాలకు పూనుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యాన్ని నీరు కారుస్తున్నారు. కొందరు పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు అక్రమ ధనార్జనే లక్ష్యంగా చేసుకుని కేసీఆర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారు. జిల్లా కలెక్టర్, పీఆర్ ఈఈ ఏటూరునాగారం మండలం కేంద్రంలో ఉన్న ఉప కార్యనిర్వాహక ఇంజనీరింగ్ కార్యాలయం, పంచాయతీరాజ్, సబ్ డివిజన్ ఏటూరునాగారం కేంద్రంగా జరుగుతున్న అక్రమాలపై దృష్టి పెడితే కోట్ల రూపాయల ప్రజాధనం వృధా కాకుండా నాణ్యతా ప్రమాణాలు కలిగిన నిర్మాణాలకు అంకురార్పణ జరిగే దిశగా కృషి చేస్తూ, అవినీతికి పాల్పడుతున్న ఆ అదికారిపై విచారణ జరపాలని ప్రజలంతా కోరుతున్నారు.

**-తెలంగాణ జాతిపిత ఆశయాలను కాలరాస్తున్నారు**

**-కోర్నా నరసింహామూర్తి .. ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు**

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణాలు, పల్లెలు అభివృద్ధి చెంది బంగారు తెలంగాణ కల సహకారం అయ్యే దిశగా కృషి చేస్తూ ఆదివాసీ గ్రామాలలో మెరుగైన రోడ్లు, భవనాలు, ఇతర నిర్మాణాలకు కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధికి ప్రణాళికలు రచించారు. కానీ కొందరు పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అధికారులు తమ స్వార్థపూరిత ఆలోచనలతో ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తూ తమ అక్రమార్జనే లక్ష్యంగా తెలంగాణ జాతిపిత కేసీఆర్ ఆశయాలను కాలరాస్తూ గ్రామాలలో పలు అభివృద్ధి పనులలో నాసిరకం నిర్మాణాలకు అంకురార్పణ చేస్తున్నారు. అధికారులు, కొందరు కాంట్రాక్టర్లతో అంటకాగుతూ లోప భూ ఇష్ట నిర్మాణాలకు నాంది పలుకుతూ ఎటువంటి అర్హత లేని వ్యక్తులతో నిర్మాణ పనులకు సంబంధించిన పనులు అప్పచెబుతున్నారు. క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని, చెప్పాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వివరించడం వల్ల అతి తక్కువ కాలవ్యవధిలోనే నిర్మాణాలు శిథిలమవుతున్నాయని, ఇటువంటి అవినీతి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్న దిశగా ముందుకు కదిలి ఆదివాసీ ప్రాంత అభివృద్ధికి విశేషమైన కృషి చేయాలి.




దేశానికికే ఆదర్శంగా నిలుస్తున్న

# తెలంగాణ పథకాలు

**కార్యకర్తలే నా బలం బలగం : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**రాయపర్తి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దంపతులు**

**రాయపర్తి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ పథకాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై ఉందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుదవారం రాయపర్తి మండలం రాయపర్తి, జేతురాంతండాలకు కలిపి రాయపర్తి శివారు తోటలో, మైలారం క్రిస్టుపురం, ఆర్‌అండ్ఆర్ కాలనీ, మొరిపిరాల, పన్యానాయక్‌తండా, పోతిరెడ్డిపల్లె, వాంకుడోతుతండా గ్రామాల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాలలో సతీమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి ఫోటోలు దిగారు. కార్యకర్తలతో మాట్లాడి వారి కష్ట సు:ఖాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత కొత్త అనే తేడా లేకుండా కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామి ఇచ్చారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే తెలంగాణ అభివృద్ధి చెందుతోందని.. సమైక్య పాలనలో నిరాదారణకు గురైన పల్లెలు నేడు అభివృద్దిలో పరుగులు పెడుతున్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, 24గంటల కరెంటు రైతుబంధు, ఆసరా పించన్లు, కళ్యాణలక్ష్మి పథకాలు దేశానికి దిక్సూచిలుగా మారాయని తెలిపారు. అభివృద్ధి సంక్షేమంలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందని ప్రశంసించారు. తెలంగాణ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. అభివృద్ధి సంక్షేమాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్చుకోలేకనే ప్రతిపక్షాల కుట్రలు చేస్తున్నారని అన్నారు. మోటర్లకు మీటర్లు పెట్టాలని బిజెపి ప్రయత్నం చేస్తోందని అన్నారు. తెలంగాణకు నయాపైసా ఇవ్వని బిజెపి కూడా తెలంగాణ గురించి మాట్లాడుతున్నారని మాయమాటల బిజెపి, కాంగ్రెస్‌ను, ప్రజలు తరిమికొట్టాలని అన్నారు. ప్రజల మనిషి సీఎం కేసీఆర్‌ను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మరోవైపు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని మంత్రి ఎర్రబెల్లి వివరించారు. దేవాలయాల, చారిత్రక ప్రదేశాల గ్రామాల అభివృద్ధికి సంబంధించిన వివరాలను మంత్రి తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో చెరువుల బాగు, మిషన్ భగీరథ మంచినీరు, రిజర్వాయర్లు, చెరువులను నింపడం, ధాన్యం కొనుగోలు, ఉపాధి హామి వంటి పలు పథకాలు, రోడ్లు, మండల కేంద్రాల అభివృద్ధి, వివిధ సంక్షేమ పథకాలను మంత్రి సోదాహరణంగా వివరించారు. అనంతరం ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషాదయాకర్‌రావు మాట్లాడుతూ మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ మంత్రి దయాకర్‌రావు నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి గురించి, ప్రజల గురించే ఆలోచిస్తారు. వారి అభివృద్ధికి గురించి ప్రజల గురించే ఆలోచిస్తారు. వారి అభివృద్ధికి పాటుపడుతారని ఇలాంటి నాయకుడు మీకు ఎమ్మెల్యేగా ఉండటం అదృష్టమన్నారు. బిఆర్ఎస్ పార్టీని, సీఎం కేసిఆర్‌ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుని కడుపులో పెట్టుకొని దీవించి అండగా ఉండాలి ఆదరించాలని చెప్పారు. మహిళలతో కలిసి ఆత్మీయ భోజనాలు చేశారు. కార్యకర్తలు, మహిళలతో కలిసి ముచ్చటిస్తూ, సరదాగా గడిపారు. అనంతరం ఉద్యమకారుడు ఫణికర మల్లయ్యను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహానాయక్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పీటిసి రంగుకుమార్‌గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ గారే నర్సయ్య, నేతావత్ కిషన్‌నాయక్, లేతాకుల సుమతియాదవ్‌రెడ్డి, అనిమిరెడ్డి యాదమ్మ, చెదుపాకకుమార్, సంకినేని ఎల్లమ్మ, భూక్య వెంట్రాం, సరిత సజ్జన్, ఎంపిటిసిలు బిల్లా రాధిక సుభాష్‌రెడ్డి, ఐత రాంచందర్, వెంకన్న, భూక్య క్రాంతి, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎండి ఉస్మాన్, ఎండి. నయీమ్, రామరావు, ముద్రబోయిన సుధాకర్, చందురాముయాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబానికి ఇన్సూరెన్స్ లబ్ధి

నర్సంపేట, ఏప్రిల్ 12చ ప్రభాతవార్త

స్థానిక నర్సంపేట పట్టణము యందు పట్టణ పద్మశాలి సంఘం నర్సంపేట కార్యనిర్వహణలో శ్రీ భక్త మార్కండేయ పురుషుల పొదుపు సంఘంలో సభ్యులుగా గతంలో కొనసాగి మరణించిన మృతుల కుటుంబానికి ఇన్సూరెన్స్ లబ్ధి కార్యక్రమం ఏర్పాటులో 1.కొంపెల్లి శివకోటి(31) వృత్తి ఫోటోగ్రాఫర్ నామిని భార్య కళ్యాణి ఇద్దరు కుమారులు రూ.29,675, 2.తుమ్మ విజేందర్ (32) వృత్తి వ్యాపారం నామిని భార్య విద్య,కుమారుడు కూతురులకు 20,356 నగదు రూపాయలు వీరి పొదుపులో లావాదేవీలు పూర్తిస్థాయిలో పరిశీలించగా మొత్తం నగదు 50 వేల ముప్పది ఒక్క రూపాయి సంఘం నుండి చేతికి ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పొదుపుసంఘాల గౌరవ అధ్యక్షులు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ మన పద్మశాలి కుల శ్రీ భక్త మార్కండేయ పురుషుల పొదుపు సంఘంలో ప్రతి సభ్యుడు కుల బాంధవులు నియమ నిమంధనలు క్రమశిక్షణ పద్ధతిలో పాటిస్తూ సమాజ అభివృద్ధిలో పోటీపడుతూ తమ కుటుంబా అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ



ఒక నిమిషం మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కూచన శ్రీనివాస్ రావు, కోశాధజకారి శ్రీరాముల శంకరయ్య, గడ్డం రాజేందర్, మెర్గు సాంబయ్య, పుట్ట రామస్వామి, పెండెం వెంకటేశ్వర్లు, వడిచెర్ల రమేష్, సంగెపు రమేష్, చిప్ప శ్రవణ్‌కుమార్, తుమ్మ ఈశ్వరయ్య, పెండెం రమేష్, వెంగళ కిరణ్, బేతి కన్నయ్య మరియు పొదుపు సంఘాల ఘుణకులు మార్తా అశోక్‌లు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



దుగ్గొండి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పంచాయతీ కార్యదర్శుల మండల శాఖ అధ్యక్షుడు వల్ల వినోద్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో కృష్ణప్రసాద్ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్యకు బుధవారం సమ్మె నోటీసును అందజేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 2019 రాత పరీక్ష ద్వారా ఉద్యోగంలో చేరారు. ప్రొఫేషన్ పిరియడ్ మూడు సంవత్సరాలు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 26వ ద్వారా 28719 జీతం పెంచారు. మరొక సంవత్సరం ప్రొఫేషన్ కాలం పెంచారన్నారు. 010 పద్ధతి ద్వారా పే స్కేల్ అమలు చేస్తామని హామి ఇవ్వడం జరిగిందన్నారు. 2023 ఏప్రిల్‌కు నాలుగు సంవత్సరాలు ప్రొఫేషనల్ పూర్తి అయిందన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలన్నారు. చాలి చాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, పారిశుద్ధ్య పనులు వన నర్సరీ మొక్కలను పెంచడం ఇంటి పన్నుల గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ నెల 28 నుండి సమ్మెకు వెళుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాణి, వైనాల రాము, పులి రఘుపతి, శివ, యాస్మిన్, స్రవంతి, రజిని, స్పందన తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నర్సంపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ఈ నెల 15న వరంగల్‌లో జరుగబోయే నిరుద్యోగ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు నర్సంపేట పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచన మేరకు నర్సంపేట పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్ అధ్యక్షతన నర్సంపేట పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి ఈ నెల 15న వరంగల్లో జరుగబోయే నిరుద్యోగ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై నర్సంపేట పట్టణంలోని నిరుద్యోగ యువత అందరూ కదం తొక్కి కదలి రావాలని ఈ నెల 15న జరగబోయే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయుటకై ప్రతి ఒక్క నిరుద్యోగ యువత అండగా ఉండి ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున వరంగల్‌కు రావాలని కోరుకుంటూ ప్రతి బూత్ నుండి నిరుద్యోగులు కదలి రవాలియన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహరాములు, నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, నర్సంపేట



బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజేందర్, రామాంజనేయులు, ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, ద్వారకపేల శక్తి కేంద్ర ఇన్చార్జి చింతం విజచరాణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు నష్టపరిహారం చెక్కుల పంపిణి

నల్లబెల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

గత సంవత్సరం జనవరి నెలలో వీచిన గాలిదుమారం, వడగండ్ల వానతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు నేడు చెక్కుల పంపిణి కార్యక్రమం చేపడుతున్నట్లు మండల వ్యవసాయాధికారి ఆర్ పరమేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మధ్యాహ్నం రెండు గంటలకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా పంట పరిహారం చెక్కులను బాధిత రైతులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి బాధిత రైతులు పాల్గొని చెక్కులను తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మండలంలోని లింగాపురం గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని టిఆర్ఎస్ పార్టీ నాయ కులు బుదవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన యాదనాల లక్ష్మి అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి. రఫి, క్లస్టర్ ఇంచార్జి కంది కృష్ణచైతన్యలు గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట స్థానిక ఎంపిటిసి పసునూటి రమేష్, తప్పెట రాజేందర్, ఎస్ఎంసీ చైర్మన్లు సుమన్, స్వామి



తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఉత్తర్వులు రాని పక్షంలో నిరవదిక సమ్మెకు సిద్ధం

చెన్నారావుపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



ఉద్యోగాల క్రమ బద్ధీకరణకు సంబందంచిన ఉత్తర్వులు రాకపోతే నిరవదిక సమ్మెకు తాము సిద్ధంగా ఉన్నామని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా విధుల్లో చేరి నేటికి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుదవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ముందుగా ఉద్యోగాల రెగ్యూరైజేషన్‌పై పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ అద్యక్షులు విజేందర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఎంపిపి సమక్షంలో నాలుగు సంవత్సరాల వేడుకలు జరుపుకున్నారు. ఇందుకు సంబందించిన వినతిపత్రాన్ని ఎంపిపికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోటిఫికేషన్ ప్రకారం 2022 ఏప్రిల్ 13 నాటికి రెండు సంవత్సరాలు పూర్తయి రెగ్యూలర్‌కు సిద్దంగా ఉన్నామన్నారు. ఇదే మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలన్నారు. గడువు విధించిన ఏప్రిల్ 28 నాటికి ఉద్యోగాల రెగ్యూరేషన్ ఉత్తర్వులు రావాలన్నారు. లేని పక్షంలో తాము నిరవదిక సమ్మెకు సిద్ధంగా ఉన్నామన్నారు. దీనిపై ఎంపిపి తమవంతు సహకారం అందివ్వాలన్నారు. అలాగే సిపిఎస్‌లుగా పనిచేస్తున్న కార్యదర్శులను ఏపిఎస్‌లుగా మార్చాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఈ నెల 15న వరంగల్‌లో నిరుద్యోగ మార్చ్

చెన్నారావుపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

అలంకార్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ఈ నెల 15న వరంగల్‌లో జరిగే నిరుద్యోగ మార్చ కొరకు సన్నాహక సమావేశం చెన్నారావుపేటలో జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెక్కొండ మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ టీఎస్పిఎస్సీ పేపర్ లీకేజి వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలన్నారు. లీకేజీ బాధ్యులపై కఠిన ర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దామరుప్పుల శేఖర్, సొలేటి రవి, బిజెవైఎం కార్యదర్శి పోతురాజు, వపర్తి మల్లయ్య, బానోతు వీరమ్మ, కొండి లక్ష్మినర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దొంతి

నల్లబెల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మండలంలోని మామిండ్ల వీరయ్యపల్లి గ్రామానికి చెందిన పెంతల నర్సారెడ్డి పెంతల కొమురెల్లి తల్లి పెంతల మల్లమ్మ ఇటీవల మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యుడు దొంతి మాధవరెడ్డి బుదవారం పరామర్శించడంతో పాటు ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాల్లాయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యేల తిరుపతిరెడ్డి, నర్సంపేట మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, కార్యదర్శి చార్ల శివారెడ్డి, సంపత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, కార్యదర్శి గాదె సుదర్శన్, సుధాకర్, గోవర్ధన్, మాజీ సొసైటి డైరెక్టర్ చిట్యాల ఉపేందర్‌రెడ్డి, మునేందర్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో మహిళ మృతి

దుగ్గొండి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన మండల రేణుక((32) అనే మహిళా ప్రమాధవశాత్తు అగ్ని ప్రమాదంలో మృతిచెందారు. స్థానిక ఎస్ఐ నవీన్‌కుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తొగర్రాయి గ్రామానికి చెందిన రేణుక అనే మహిళా తన సొంత ఇంట్లో పనిచేస్తుండగా జరిగిన అగ్ని ప్రమాదంలో మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలికి భర్త ఉన్నారన్నారు. దుగ్గొండి పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.




# నిషేధిత మావోయిస్టులకు సహకరించవద్దు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జే.సురేందర్ రెడ్డి**

**-యువతకు క్రీడా సామాగ్రి, ప్రజలకు దోమ తెరల పంపిణీ**

*మహాముత్తారం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

నిషేధిత మావోయిస్టులకు ప్రజలు, గుత్తికోయ ప్రజలు సహకరించవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జే.సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మావోయిస్టుల ప్రభావిత ప్రాంతమైన మహాముత్తారం(అడవి ముత్తారం) మండలంలోని సింగారంలో పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పి సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. వివిధ గ్రామాల నుంచి మద్దిమడుగు, దండేపల్లి గుత్తికోయ గుంపుల నుంచి 300మంది వైద్య శిబిరానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ..ప్రజల సమస్యలు, అవసరాల కోసం, భద్రత కోసం, పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. ప్రజలకు పోలీసుల సేవలు మరింత చేరువ చేసేందుకు వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్లు



వివరించారు. గుత్తికోయలు, మారుమూల గ్రామాల ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల, గుత్తికోయల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని నిపుణులైన డాక్టర్ల బృందాన్ని పిలిపించి, మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామని, ఉచితంగా మందులతో పాటు మెరుగైన వైద్యం అవసరం అయిన వారిని పెద్ద ఆసుపత్రులకు పోలీస్ శాఖ తరపున తీసుకెళ్తామని అన్నారు. గుత్తికోయలు, ప్రజలు, మహిళలకు పోలీసులపై ఉన్న సదాభిప్రాయాన్ని అలాగే ప్రభుత్వం పట్ల ఉన్న నమ్మకాన్ని మరింత పెంపొందేలా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఎస్పి పేర్కొన్నారు. మారుమూల గ్రామాల్లో అభివృద్ధి చాలా దూరంగా బతుకుతున్న ప్రజలు, గుత్తికోయలను అభివృద్ధి మార్గం వైపు ప్రయాణించేలా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని, ముఖ్యంగా ప్రజలు, గుత్తికోయలు తమ పిల్లల చదువును నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. చదువు, క్రీడల్లో ప్రతిభ గల యువకులను ప్రోత్సహించడానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని, అలాగే గుత్తికోయల నీటి అవసరాలను తీర్చుతామని, అంతేకాకుండా వారి వివిధ సమస్యలపై ప్రభుత్వానికి నివేదిస్తామని అన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, గుత్తికోయ గుంపుల్లో, గ్రామాల్లో కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పి సురేందర్ రెడ్డి కోరారు. అనంతరం యువతకు, గుత్తికోయ ప్రజలకు క్రీడా సామాగ్రితో పాటు, దోమ తెరలను అందించారు. ఈకార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్ఐలు సుధాకర్, నరేష్, శ్రీనివాస్, డాక్టర్లు సురేష్, రామకృష్ణ, శ్యామ్ ప్రసాద్, సందీప్, శ్రీనివాస్, రఫీ, సింగారం సర్పంచ్ మొక్క రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్లో సీటు సాధించిన ఆదర్శ విద్యార్థి నిహన్

*కాటారం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్లో 5వ తరగతి చదువుతున్న గారెపల్లి గ్రామానికి చెందిన ఈర్నాల నిహన్ సైనిక్ స్కూల్లో సీటు సాధించాడు. ఇటీవల జరిగిన ఎంపిక పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి కరీంనగర్లోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్(సిబియస్ఈ)లో 6వ తరగతిలో సీటు సాధించాడు. విద్యార్థి నిహన్, అతగి తల్లిదండ్రులు సంధ్య-సుమన్ దంపతులను పాఠశాల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, పలువురు అభినందనలు తెలిపారు.

## పంచాయతీ రికార్డులను పరిశీలించిన డిఎల్పిఓ సుధీర్ కుమార్

*మల్హర్రావు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*



మండలంలోని అడ్వాలపల్లి పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను డిఎల్పిఓ. సుధీర్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. అనంతరం పల్లెప్రగతి ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామంలో నెలకొన్న పారిశుధ్య పనులను ప్రతి రోజూ సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలోని పలు వార్డులను సందర్శించి ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలని సూచించారు. వారివెంట పంచాయతీ కార్యదర్శి సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీ రుణాల ఇంటర్వ్యూల నిర్వాహణ

*కాటారం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మైనారిటీ కార్పోరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు బుధవారం ఇంటర్వ్యూలను నిర్వహించినట్లు యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ తెలిపారు. సమావేశంలో యంపిడిఓతో పాటు యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, కేడిసిసి, ఎస్బిఐ, టిజిబి బ్యాంకు మేనేజర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జేపిఎస్లను ఒకే విడుతలో క్రమబద్ధీకరించాలి

**-వినతిని అందించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు**

*కాటారం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*



జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియామకమై నాలుగు సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా బుధవారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కేక్ కట్ చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినట్లుగా జేపిఎస్లను క్రమబద్ధీకరిస్తూ జేపిఎస్, ఓపిఎస్ అనే తేడా లేకుండా కాలపరిమితితో సంబంధం లేకుండా అందరినీ ఒకే విడుతలో క్రమబద్ధీకరిస్తూ వారి ప్రొబేషనరీ కాలాన్ని కూడా సర్వీసుగా పరిగణించాలని కోరుతూ ఎంపిపి పంతకాని సమ్మయ్య, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్యలకు ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు నివేదించాలని వినతిని అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలైనా పల్లెప్రగతి, హరితహారం , కంటి వెలుగు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మొదలగు కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న జేపిఎస్లను గుర్తించి రెగ్యూలరైజ్ చేయాలని కోరారు. సీనియర్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చీమలపాడు అగ్నిప్రమాద ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**- ఏం వెలగబెట్టారని ఆత్మీయ సమ్మేళనాలు**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:*

అధికార బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఆత్మీయ సమ్మేళనాలు ఏం సంకేతాలు ఇవ్వడానికో అర్థం కావడట్లేదని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆగ్రహ వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం కారేపల్లి మండలంలోని చీమలపాడులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం పేరుతో నాయకులు, కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతికి, 8 మంది



క్షతగాత్రుల కుటుంబాలకు అధికార బీఆర్ఎస్ పార్టీదే బాధ్యత అని అన్నారు. బాధిత కుటుంబాలకు ఎంపీ నామా నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్లు బాధ్యత వహించడమే కాకుండా బాధిత కుటుంబాల వారికి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికార బీఆర్ఎస్ సార్లు అధికారం చేజిక్కించుకున్నప్పటికీ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్న ఇప్పటి నుంచే పరోక్ష ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టి పెద్ద మొత్తంలో డబ్బులను ఖర్చు చేస్తోందని ఆరోపించారు. అందులో భాగంగానే చీమలపాడు ఘటన చోటు చేసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీపావళి సందర్భంగా దుకాణదారులకు టపాకాయలు అమ్ముకోవడానికి లైసెన్సు ఇవ్వడానికి సవాలక్ష కండీషన్లు పెట్టే అధికారులు అధికార పార్టీ సభలు, సమావేశాలు, ర్యాలీలు, పాదయాత్రలకు ఏ విధంగా బాణసంచా కాల్చేందుకు అనుమతులు ఇస్తున్నారనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిందన్నారు. వేసవికాలం మరి ముఖ్యంగా పూర్తి గ్రామీణ ప్రాంతమైన చీమలపాడు లాంటి ప్రాంతంలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడమే ఎక్కువైతే అలాంటి ప్రదేశాల్లో ఇష్టారాజ్యంగా బాణసంచా కాల్చి ఇద్దరు మృతికి, ఎనిమిది మంది క్షతగాత్రులు కావడానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, క్షతగాత్రుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్రావు, సాయి, శనిగరపు నిరంజన్కుమార్, మాలోత్ వీరు నాయక్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్లపల్లి మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

*మల్హర్రావు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ శ్రీనుబాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఎడ్లపల్లి కాంగ్రెస్ గ్రామ మహిళా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ మహిళా అధ్యక్షురాలుగా చెన్నవేన భాగ్య, ఉపాధ్యక్షురాలుగా దాసరి భారతి, ప్రధాన కార్యదర్శిగా జంగిడి బతుకమ్మ, కోశాధికారిగా మంథని లక్ష్మీ, సంయుక్త కార్యదర్శిగా దువాసి లక్ష్మీ, ప్రచార కార్యదర్శిగా గుగులోతు కవిత, గౌరవ అధ్యక్షురాలుగా వేల్పుల లక్ష్మీ, కార్యవర్గ సభ్యులుగా విజయగిరి విజయ, పంతకాని ఈశ్వరి, పెనుగొండ సారమ్మ, చెన్నవేన సుగుణ, పేట లక్ష్మీ, మంథని వెంకటమ్మ నియమితులయ్యారు. గ్రామ సర్పంచ్ జనగామ స్వరూప-బాపు, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, పాల్గొన్నారు.

# నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర వహించాలి

**- షీటీమ్ ఎస్ఐ విద్యాసాగర్**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

మహిళలు, చిన్నారులపై నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని జాగ్రత్తతో మెలగం వల్ల నేరాలను అదుపు చేయవచ్చుని వరంగల్ షీ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ కంచి విద్యాసాగర్ అన్నారు. బుదవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని సిటీ మహిళా డిగ్రీ కాలేజిలో 250 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు మహిళలపై అత్యాఆరాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు9. విద్యార్థులు




ఈవ్టీజింగ్, ర్యాగింగ్పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజి సెక్రటరీ పులి శ్రీనివాస్, డైరెక్టర్ రాజేందర్రెడ్డి, ప్రిన్సిపాల్ రాజేందర్లు పాల్గొని మాట్లాడారు. నేటి కాలంలో అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రయాణాలు చేసేటప్పుటు అపరచిత వ్యక్తులతో ఎలాంటి విషయాలను, ఫోను నెంబర్లను, ఫోటోలను షేర్ చేసుకోవద్దని, సోషల్ మీడియాలో పరిచయమైన వారితో ఎలాంటి వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకోవద్దని, ప్రేమ పేరుతో వాళ్లు చెప్పే మాటలను నమ్మి తల్లిదండ్రులకు తెలియకుండా తెలియని ప్రదేశాలకు వెళ్లకూడదని అన్నారు. ఎస్ఐ మల్లేషం, షీటీమ్ హెడ్ కానిస్టేబుల్, బిచ్చానయాక్, కానిస్టేబుల్ వంశీకృష్ణ, భరోసా టీమ్ రజిత, సాగరిక, కాలేజి లెక్చర్స్, నరేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## అనగారిన వర్గాలకు విద్య అందించిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*

హన్మకొండలోని జ్యోతిరావు పూలే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షులు బాలరాజు అధ్యక్షతన జరిగిన పూలే జయంతి కార్యక్రమంలో బిసి స్టడీ ఫోరం వ్యవస్థాపక చైర్మన్ సాయిని నరేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలోని అసమానతలను తొలగించడానికి ఎన్నో త్యాగాలు చేసి అనగారిన వర్గాలకు విద్య అందించడానికి ఎన్నో ప్రైవేటీకరణ వల్ల ఆ విద్య నేడు మెజారిటీ ప్రజలకు అందని ద్రాక్ష అయిందని, సమాన విద్యా సాధన కోసం సమరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి రజనీకాంత్, కాలనీ వైస్ ప్రెసిడెంట్ రాంబాబు, సెక్రెటరీ తిరుపతి, జాయింట్ సెక్రెటరీ శ్రీకాంత్, ట్రెజరర్ నరసింహయ్య, కాలనీ సభ్యులు నాగరాజు, బుజ్జన్న, వెంకన్న, రజినీకాంత్, జగదీష్, శేఖర్, శ్రీనివాస్, శ్రీనాథ్, సురేందర్ నాథ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్లో సభ్యత్వం ఉన్న సభ్యుల యొక్క సమగ్ర సమాచారాన్ని సేకరించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో సభ్యత్వం ఉన్న సభ్యుల యొక్క సమగ్ర సమాచారాన్ని సేకరించాలని ప్రెస్ క్లబ్ కమిటీ నిర్ణయించింది. ప్రెస్ క్లబ్ సభ్యుల సమగ్ర సమాచారం సేకరించడానికి రూపొందించిన సమాచార పత్రాలను ప్రెస్ క్లబ్ కమిటీ ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో సభ్యత్వం కలిగిన సభ్యుల యొక్క పూర్తి సమాచారాన్ని సేకరించాలని ప్రెస్ క్లబ్ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించిందని తెలిపారు. సభ్యులకు పారదర్శకంగా సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందజేయాలనే సదుద్దేశంతోనే సభ్యుల యొక్క వ్యక్తిగత, కుటుంబ, ఉద్యోగ వివరాలన్నింటినీ సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20 వరకు సభ్యుల తమ సమాచారాన్ని ప్రెస్ క్లబ్లో అందజేయాలని ఆయన సూచించారు. ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు సమాచార పత్రాలను సభ్యుల నుంచి స్వీకరిస్తామనీ



తెలిపారు. సమాచార పత్రాలు ప్రెస్ క్లబ్లో అందుబాటులో ఉంటాయనీ ప్రతి ఒక్కరూ సమాచారాన్ని అందజేచాలని ఆయన తెలిపారు. సమాచార పత్రానికి సభ్యుడి ఫోటో, కుటుంబ సభ్యుల ఫోటోలు, ఆధార్ కార్డుల జిరాక్స్ ప్రతులు, ప్రెస్ క్లబ్ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డు, పని చేస్తున్న సంస్థ జారీ చేసిన గుర్తింపు కార్డు జిరాక్స్, అక్రిడేషన్ కార్డుల జిరాక్స్ ప్రతులను జత చేయాలని తెలిపారు. సమాచారం అందించని సభ్యులకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించడం జరగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగే శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, అల్లం రాజేష్ వర్మ, సంయుక్త కార్యదర్శులు సంపెట సధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సధాకర్, బూర్ల నరేందర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు, వీరగోని హరీష్, జనగాని ఆంజనేయులు, యండీ నయీం పాష, గుండబోయిన దిలీప్ కుమార్, కందుకూరి సంజీవ్, నన్నపనేని భరత్ కుమార్, మంచాల రాజు, బాలవారి విజయ్ రాజ్ పాల్గొన్నారు.

## రైతుల మిర్చి బస్తాలపై పరిమితి విధించి కటింగ్ చేస్తే ఊరుకునేది లేదు

**- జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన రైతు సంఘాలు**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



రైతులు ఆరుగాలం కష్టించి పండించిన అమ్ముకోవడానికి మార్కెట్లో పరిమితి విధించి ఆ పరిమితి మించిన బస్తాలకు కటింగ్ విధించే పద్దతిని రైతు సంఘాల పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఏఐకెఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఏఐకెఫ్ జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, వీరగోని శంకరయ్య, తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి సూదమల్ల భాస్కర్, ఏఐకేఎస్ అధ్యక్షులు వల్లందాస్ కుమార్, వివిధ రైతు సంఘాల జిల్లా బాధ్యులు ఎన్రెడ్డి హంసారెడ్డి, ఒదెల రాజన్న, కోరబోయిన కుమారస్వామి, వరప్రతాప్లు తెలిపారు.

## కేయూ దూరవిద్య పీజీ పరీక్షలలో 26మంది డిబార్

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :*

కేయూ పరిధిలో జరుగుతున్న దూరవిద్య పీజీ మొదటి సంవత్సరం పరీక్షలలో 26మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

## మహనీయుల జయంతి ఉత్సవ సభ

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :*



మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని డీఎంఎస్ఎ, డీబీఎస్ఎ, టీబీవీఎస్ విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో బొట్లతేజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొ.బన్న ఐలయ్య మాట్లాడుతూ దేశం కులవివక్షతో నిర్మాణమైనదేశం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలను చదువుకు సమానత్వానికి కనీసం మనిషిగా బ్రతికే హక్కులను దూరం చేసిన ఈ వ్యవస్థను చదువు ద్వారా సంస్కరించిన మహనీయులు మహాత్మా పూలే అంబేద్కర్ అని ఈ సమాజం కోసం వారి జీవితాలను త్యాగం చేసిన వ్యక్తులను కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.జి.హనుమంతు, తెలంగాణప్రజావేదిక కన్వీనర్ తిరుణహరి శేషు, బహుజన విద్యార్థిసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చిర్రరాజు, డీబీఎస్ఏ జిల్లా అధ్యక్షుడు సురేందర్ మాట్లాడుతూ ఈ సమాజం కోసం వారి జీవితాలను త్యాగం చేసిన మహనీయుల ఆలోచనలను ముందుకు తీసుకపోవడమే విద్యార్థి సంఘాల బాధ్యత అని తెలిపారు. రజనీకాంత్, ఠాగూర్ కొబ్లర్, వెంకటేష్, క్రాంతి, అభినయ్, తపస్వి, తులసి, మహేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం


*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :*

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం మనువాదాన్ని మట్టుపెడుదాం అనే నినాదంతో సీఐటీయు సామాజిక న్యాయ వారోత్సవాలను నిర్వహిస్తుందని సీఐటీయు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ తెలిపారు. సామాజిక న్యాయవారోత్సవాలలో భాగంగా బుధవారం కేయూలో సామాజిక ఉద్యమ నిధిని సేకరించారు. ఈసందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ దళితులు గిరిజనులు మహిళలు మైనార్టీలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడే ప్రజాసంఘాలకు అండగా కార్మిక వర్గం నిలుస్తుందని అందుకోసం సంఘీభావ నిధిని సేకరిస్తున్నామని కులవివక్షతకు వ్యతిరేకంగా రాబోవుకాలంలో సీఐటీయు పెద్దఎత్తున పోరాటాలు చేస్తుందని తెలిపారు. సామాజికన్యాయం రాజ్యాంగ పరిరక్షణకోసం ఈనెల 13న పదికిలోమీటర్ల పాదయాత్రను సీఐటీయు చేపడుతుందని దానిని జయప్రదం చేయాలని రాగుల రమేష్ కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టెక్నికల్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వై.రవికుమార్, క్లాస్ ఫోర్త్ యూనియన్ జనరల్ సెక్రటరీ ఆల్ యూనివర్శిటీస్ సీఐటీయు రాష్ట్ర అధ్యక్షులు మెట్టురవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కచ్చుకాయల చిరంజీవి, యూనివర్శిటీ సీఐటీయు అధ్యక్షులు రాంచందర్ ప్రధాన కార్యదర్శి దేశిని రవికుమార్ నాయకులు రాజేందర్, మదు, సందీప్, నయీమ్, తోట ప్రభాకర్ పాల్గొన్నారు.




## టీపీఎస్ఎఫ్ మండల కమిటీ ఎన్నిక

*స్టేషన్ఘన్పూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :*



స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ మండల కమిటీ ఎన్నిక జరిగింది. బుధవారం జరిగిన ఈకార్యక్రమంలో అధ్యక్షునిగా లకావత్ సంతోష్నాయక్, ప్రధాన కార్యదర్శిగా జిల్లెల శేఖర్, ఉపాధ్యక్షునిగా ఇల్లందుల సురేందర్బాబు, కోశాధికారిగా రొయ్యల నరేష్, జాయింట్సెక్రటరీగా జి.జే సుమణి, కన్వీనర్గా సిహెచ్.వేణుగోపాల్, ఈసీ మెంబర్గా శారద, అవినాష్, భవాని, అనురాధ, ఇర్ఫాన్, అశోక్లను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా అధ్యక్షుడు సంతోష్నాయక్ మాట్లాడుతూ జేపీఎస్ల రెగ్యులరైజేషన్కోసం కృషిచేస్తానని తెలిపారు. ఈనెల 28లోపు రెగ్యులర్ ప్రకటన రాకపోతే సమ్మెకు దిగుతామని తెలియచేశారు. అందుకు సీనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. అనంతరం జిల్లా స్టాండింగ్కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందచేశారు. ఎంపీవో సుధీర్కుమార్, పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు తిరునగరి శ్రీకాంత్, ఈవో సత్యనారాయణ పాల్గొన్నారు.

# 5వ రోజు ఉత్తర యుద్ధం నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

5వ రోజు ఉత్తర యుద్ధం నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. గత కొన్ని రోజులుగా నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రోజువారి షెడ్యూల్లో భాగంగా కొన్ని గ్రామాలను ఎంపిక చేసి పార్టీలకతీతంగా గ్రామస్తులందరినీ ఏకం చేస్తూ, దిగ్విజయంగా నిర్వహిస్తున్న ఉత్తర యుద్ధం కార్యక్రమాన్ని పురష్కరించుకొని, బుధవారం ఖానాపురం మండలం అశోక్‌నగర్, నర్సంపేట రూరల్ మండలంలోని గురిజాల, దుగ్గొండి మండలంలోని నాచినపల్లి గ్రామాల రైతులు మరియు నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఉత్తర యుద్ధంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం



చేయాలనే ప్రధానమైన డిమాండ్‌తో పాటు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పద్ధతులు ప్రజలకు ఇబ్బంది పెట్టేవిధంగా ఉన్న విషయాన్ని స్పష్టంగా తెలియపరుస్తూ, ఇట్టి సందేశాన్ని పోస్టల్ కార్డు ద్వారా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యుల వారికి పంపి, ఉపాధి హామీ పథకంపై పెట్టిన షరతులను వెంటనే ఎత్తివేయాలని పోస్టల్ కార్డు ఉద్యమం ద్వారా నిరసన వ్యక్తం చేయాలని ఎమ్మెల్యే ఇచ్చిన పిలుపు మేరకు ప్రజలంతా ఎక్కువ సంఖ్యలో భాగస్వామ్యం అవుతూ ఇట్టి కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తున్నారు. మరికొన్ని రోజులపాటు నిర్విరామంగా జరిగే ఇట్టి కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గంలోని రెండు లక్షల మంది రైతులచే ఈ యొక్క పోస్టల్ కార్డు సందేశాన్ని కేంద్రానికి తెలియపరిచే విధంగా ఎమ్మెల్యే ప్రణాళిక చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల్లోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్స్, పీఏసీఎస్ చైర్మన్లు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, మండల పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల ప్రజలు మరియు పార్టీలకతీతంగా రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో

**నెక్కొండ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



నర్సంపేట, డిప్యూటి డీఎంఅండ్ హెచ్‌వో డా.ప్రకాష్ బుదవారం కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించారు. మండలంలోని అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నక్కల గుట్టతండా గ్రామంలో ఈ నెల 11 నుండి కంటి వెలుగు శిబిరం కొనసాగుతుంది. ఈ మేరకు డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో శిబిరాన్ని ఆకస్మికంగా సందర్శించారు. అందుకు సంబందించిన రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. శిబిరం ఎలా కొనసాగుతుంది తగిన ఏర్పాట్లు ఉన్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు ఇవ్వాలన్నారు. వీటితో పాటే ఇతర ఆరోగ్య కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు తగిన సలహాలు సూచనలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.అరుణ్‌కుమార్, గ్రామ సర్పంచ్ అంశమ్మ, సూర్‌వైజర్ అజ్మీర రాజు, ఆప్తాలమిస్టు నమాల అనిల్‌కుమార్, డాటా ఎంట్రీ ఆపరేటర్ అఖిల, వైద్య సిబ్బంది తోట పద్మ, ఆశా కార్యకర్తలు రామారావు, అరుణ, రాముడు, కళ్యాణి, కొయ్యడ సరిత తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు విలువలకు నిలువుటద్దం కామ్రేడ్ రాజేశ్వరరావు

**నర్సంపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

కమ్యూనిస్టు విలువలకు నిలువుటద్దం కామ్రేడ్ రాజేశ్వరరావు అని ఎంసిపిఐ(యు) నాయకులు పెద్దారపు రమేష్ అన్నారు. కామ్రేడ్ హవేలీ రాజేశ్వరరావు మహబూబ్ పల్లె గ్రామంలో ఎంసిపిఐయుపార్టీ సీనియర్ నాయకునిగా పని చేశారని ఈ గ్రామం చుట్టూ పక్కల పార్టీ ప్రజా సంఘాల కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నారని, ఎన్నో రాజకీయ విచ్ఛిన్నతలు వచ్చి చాలా మంది పార్టీకి ద్రోహం చేసిన కామ్రేడ్ రాజేశ్వరరావు మాత్రం చెక్కుచెదరనివిశ్వాసంతో ఎన్నో ఆటు పోటులు తట్టుకొని తుది శ్వాస వరకు నమ్మిన ఎంసిపిఐయు ఎర్రజెండాకు వన్నె తెచ్చారు కాని ఎన్నడూ ఆత్మవంచన చేసుకుంటూ పార్టీకి ద్రోహం చేయలేదని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం వెంకన్న అన్నారు. బుధవారం అమరజీవి కామ్రేడ్ హవేలి రాజేశ్వరరావు భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ఎన్నో ఆర్థిక అవకాశాలు బైర్జువా, పాలకవర్గ పార్టీలన్నీ కల్పించిన, చివరికి ఎంసిపిఐయు పార్టీకి రాజీనామా చేయకుండా ఉంటే నీకు అనేక సమస్యలు వస్తాయని హెచ్చరిక చేసిన నమ్మిన ఎంసిపిఐయు సిద్ధాంతంను వదిలి బయటకు వెళ్లే ప్రసక్తే లేదని ఎంతో ఆత్మవిశ్వాంతో ఎంసిపిఐయు వెనుకాల నిలబడినారని, తన సైకిల్ మీద ఏ కార్యక్రమం ఎంత దూరంలో ఉన్న పట్టుదలతో పాల్గొన్న చైతన్యం కలిగిన కామ్రేడ్ రాజేశ్వరరావు తమ సమీప గ్రామం గురిజాలకు చెందిన



ఎంసిపిఐయు జిల్లా నాయకులు కామ్రేడ్ మర్రి వెంకటయ్యకి రక్షణ ఏర్పాటులో ఎంతో క్రియాశీలక భూమిక పోషించిన కామ్రేడ్ రాజేశ్వరరావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ నాగెల్లి కొమురయ్య, జిల్లా నాయకులు సింగతి మల్లికార్జున్, ఎల్లబోయిన రాజు, కంకణాల మల్లికార్జున్, జన్ను రమేష్, బుడిమే సురేందర్, బత్తిని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాలు నిలుపడం కాదు..!

## వారి కలలను నిజం చేయండి

**నల్లబెల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

ప్రజా హితం కోసం నాటి మహనీయులు అనేక రకాల చట్టాలు చేసి మన జీవనానికి బంగారు బాటలు వేసిన మహనీయుల విగ్రహాలను ప్రతిష్టించడం కాదు వారు కన్న కళలను నిజం చేసినప్పుడే ఆ మహనీయులకు ఇచ్చే గౌరవమని అనగారిన వర్గాల ఐక్య వేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పరికి కోర్నేల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుదవారం ఆయన మాట్లాడుతూ పాలకులు అట్టహాసంగా ప్రపంచ మేదావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను పోటి పడి ఒకరికంటే ఒకరు ఎక్కువగా నెలకొల్పుతున్నారని దానికి తాము స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. విగ్రహాలను పెడితేనే మహనీయుల కళలు నిజం కావని ఆ మహనీయుల కళలను నిజం చేయాలంటే అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగానికి అనుగుణంగా పరిపాలన కొనసాగినప్పుడే వారికి మనమిచ్చే నిజమైన గుర్తింపు అని ఆయన పేర్కొన్నారు. రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రారంభించే అంబేద్కర్ విగ్రహ కార్యక్రమానికి అంబేద్కర్ వాదులను మేదావులను విద్యావంతులను ప్రత్యేక ఆహ్వానంతో ప్రభుత్వం దేశ రాజదానికి తీసుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు. సభలకు సమావేశాలకే పరిమితం కాకుండా రాజ్యాంగం పట్ల ఉన్న మానవ హక్కులను, విలువలను ప్రజాప్రతినిధులు సమక్రమంగా నిర్వర్తించేలా చూసినప్పుడే అసలైన రాజ్యాంగానికి మనం ఇచ్చే మర్యాద అని ఆయన పేర్కొన్నారు. ఏదేమైనప్పటికి దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర రాజదాని హైదరాబాద్ నుండి కొత్త అసెంబ్లీ నిర్మాణ ప్రాంగణలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

## ఇంటి ఇంటికి బిజెపి పోస్టర్ ఆవిష్కరణ

**నెక్కొండ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ బిజెపి మండల అధ్యక్షులు సింగారపు సురేష్ మరియు మంద కార్తీక్ ఓబీసీ మాచర్ల రఘు కన్వీనర్‌లు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామా బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సంపదను దోచుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

**-మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

బిజెపి మతం పేరిట ప్రజలను విడగొడుతుంటే బీఆర్ఎస్ రాష్ట్ర సంపదను దోచుకుంటున్నదని మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి 10 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినాయి. నర్సంపేట నియోజకవర్గంలో 3,4,5,15 డివిజన్లో హాత్ సే హాత్ జోడో యాత్రలో బలహీనవర్గాల ఆశాజ్యోతి, అభివృద్ధి ప్రధాత మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఇంటి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాహుల్ గాంధీ సందేశపత్రముతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జిషీట్ ప్రజలకు అందజేస్తూ బిజెపి మతం పేరిట ప్రజలను విడగొడుతుంటే బిఆర్ఎస్ రాష్ట్ర సంపదను దోచుకుంటున్నదని విమర్శించారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఉచిత విద్యుత్, నాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దేశం మొత్తం మీద ఒకేసారి ఆంక్షలులేని రుణమాఫీ చేయడం అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం, పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడం కోసం ఫీజు రీయొంబర్స్‌మెంట్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. అమ్మ హస్తం ద్వారా రేషన్ షాపులో 9 రకాల నిత్యావసర సరుకులు, 108,104 అంబులెన్స్ సేవలు, జలయజ్ఞం కింద ఎత్తిపోతల పథకాల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చి ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్చినది కాంగ్రెస్ పార్టీ అని



అన్నారు. హస్తానికి 5 వేళ్లు-అధికారంలోకి రాగానే ప్రజలకు 5 మేళ్లు..ఏకకాలంలో రైతు రుణమాఫీ 2 లక్షలు, ఆడబిడ్డలకు రూ.500కి గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల సాయం, ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కనీస పెన్షన్ 5000, మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున విజయవంతం చేశారు.

# రహదారులపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు

**నల్లబెల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**


ప్రధాన రహదారులపై ధాన్యాన్ని ఆరబోసినట్లయితే ఎంతటి వారిపైనైనా కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్ఐ సురేష్‌నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని జాతీయ రహదారిపై ఆరబోసిన ధాన్యం విషయంలో ధాన్యాన్ని తొలగించాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులపై వరి ధాన్యం, మొక్కజొన్న తదితర పంటలను ఆరబోయడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని దీంతో పలువురు ప్రయాణికులు ప్రాణాలు పోగొట్టుకోవడంతో పాటు కొంత మంది తీవ్ర గాయాలపాలై మంచానికి పరిమితమయ్యారని వారు గుర్తు చేశారు. ఇటీవల భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ధాన్యాన్ని ఆరబోస్తే ఆరబోసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడంతో పాటు కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించిన విషయం విధితమే అని



ఆయన గుర్తు చేశారు. రహదారులపై ఆరబోసిన ధాన్యాన్ని వెంటనే తొలగించాలని లేని పక్షంలో సంబందిత వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# ఆపదలో ఆదుకునేది శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్

గోవిందరావుపేట ప్రభాతవార్త: ఆపదలో ఉన్న ప్రతి వారిని ఆదుకునేది శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ అని బుసాపురం గ్రామ ప్రజలు అన్నారు. బుధవారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పాలెం రాజమల్లు కుటుంబానికి శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిషా నాగ రమేష్ రూ.3వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. రాజమల్లు కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, బుసాపురం గ్రామస్తులు ఇందారపు రమేష్, బాడిశ నవీన్, ఆదినారాయణ, గుమ్మల వీరస్వామి, మునిగెల మహేష్, కొమరం నితిన్, జానపట్ల జయరాజు, కనుకుంట్ల నాగరాజు, డిజే వెంకట్, గ్రామస్తులు బుద్దుల పైడి, బుద్దుల సంధ్య, బుద్దుల సుధాకర్, ఈసం లావణ్య, పేరమాండ్ల భాగ్య, పాలెం నాగరాజు, మాజీ సర్పంచ్ పాలెం యాదగిరి, చిలుక నవీన్, అరిగెలా శ్రీలత, తిప్పరపు నగేష్, తిప్పరపు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం దిగివచ్చేంత వరకు పోరాటం ఆగదు



చెన్నారావుపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం దిగి రావాలని లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎంపిపి బాదావత్ విజేందర్ అన్నారు. జాతీయ ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలంటూ చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమం మండలంలోని ఎల్లాయిగూడెం చెరువుకొమ్ముతండా బోడమాణిక్యతండా, పదహారు చింతల్‌తండా గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఉపాధిహామిని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. వ్యవసాయ రంగాన్ని ఉపాధిహామికి అనుసందానం చేయడం వల్ల ఎంతో మందికి లాభం చేకూరుతుందన్నారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మంద జయ జనార్ధన్, బోడ విజయ బద్దునాయక్, బోడ ఆనంద్, బానోతు శారద గణేష్, ఉపసర్పంచ్ విజయ్‌కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు సాంబయ్య, రాజారాం, బోడ మురళినాయక్ తదితరులు ఉన్నారు.

లింగాపురంలో....

కాగా ఈ పోస్టు కార్డు ఉద్యమం మండలంలోని లింగాపురం గ్రామంలో మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, క్లస్టర్ ఇంచార్జి కంది కృష్ణచైతన్య, ఎంపిటిసి పసునూటి రమేష్, కుసుమ నరేందర్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాజులపాటి ఉమ, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు తొప్పెట మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యువ రచయితకు అరుదైన అవకాశం



చెన్నారావుపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మండలంలోని పాతముగ్దుంపురం గ్రామానికి చెందిన దిలీప్ బండారికి అరుదైన అవకాశం లభించింది. ఈ యువ రచయిత గతంలో తెలుగు టిలివిజన్ రచయితల సంఘం ఎగ్జిగ్యూటివ్ కమిటీ సభ్యుడిగా గతంలో కొనసాగుతున్నాడు. మరోసారి యువ రచయితకు ఇలాంటి అవకాశం లభించింది. దిలీప్ రెండో సారి ఎగ్జిగ్యూటీవ్ కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు తెలుగు టెలివిజన్ రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నాగమాల సురేష్, అధ్యక్షుడు శ్రీశైలమూర్తి, ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డిలు దిలీప్‌ను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ రెండో సారి తాను సభ్యునిగా ఎన్నిక కావడం గర్వకారణం అన్నారు. సంస్థ నిర్వాహకులు తమను గుర్తించి ఇలాంటి అవకాశం ఇవ్వడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని రచనల ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తామన్నారు.

## ఉపాధిహామిని నిర్వీర్యం చేయవద్దు



దుగ్గొండి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని నిర్వీర్యం చేయవద్దని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఉత్తర యుద్ధం కార్యక్రమాన్ని బుదవారం చేపట్టారు. అనంతరం పెద్ది సుదర్శన్‌రెడ్డి పోస్టు కార్డు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసందానం చేయాలన్నారు. కూలీలు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఉత్తరాలను పోస్టు చేశారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధిహామి పథకంపై కక్ష సాధింపు దోరణి అవలంభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపిటిసి మమత మోహన్, ఉసర్పంచ్ జంగ రాజిరెడ్డి, నాయకులు, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, శ్రీరామోజు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో....

మండల కేంద్రంలోని బుదవారం ఉత్తరాల ఉద్యమం అట్టహాసంగా కొనసాగింది. రైతులు, ఉపాధిహామి కూలీలు, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం అధ్యక్షతన జాతీయ ఉపాదిహామి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రికి ఉత్తరాల ద్వారా సమాచారాన్ని పంపించే ఉద్యమాన్ని అట్టహాసంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు నాగవెల్లి శ్రీనివాస్, రైతులు, ఉపాధిహామి కూలీలు, గ్రామస్తులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణ దారులకు నోటీసులు ఇచ్చిన అధికారులు




నర్సంపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

పట్టణ శివారు పాఖాల రోడ్డు ఏజెన్సీ ఏరియాలో అక్రమంగా ఇల్లు నిర్మాణం చేసుకున్న వారికి రెవిన్యూ అధికారులు బుదవారం నోటీసులు ఇచ్చారు. బుదవారం వార్త పత్రికలో ఏజెన్సీ ఏరియాలో అక్రమ నిర్మాణాలు అనే శీర్షికతో ప్రచురితమైన వార్త కథనానికి స్పందించిన స్థానిక తహసీల్దార్ ఆర్‌వి రజాక్‌తో పాటు మరికొంత మంది సిబ్బందిని అక్రమ నిర్మాణాల వద్దకు పంపించారు. ఆర్‌వి రజాక్ ఆధ్వర్యంలో ఏజెన్సీ భూముల్లో క్రయ విక్రయాలు అనుమతి లేని నిర్మాణాలకు చేపట్టకూడదని హెచ్చరికలు చేసి వారికి నోటీసులు జారీ చేశారు.

# ములుగు వార్త

## లక్ష్మీదేవిపేటలో తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

### పరామర్శించిన నేతకాని సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు జిముడ రాజు



వెంకటాపూర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :

మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో గోవు దుర్గయ్య మృతి చెందగా ఆయన ఒక్కగానొక్క కుమార్తె గోగు శ్రీదేవి తండ్రికి తలకొరివి పెట్టింది. గత 13 రోజులుగా అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆర్థికంగా చితికిపోయిన నిరుపేద కుటుంబానికి చెందిన దర్గయ్య మృతదేహానికి నేతకాని సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు జిముడ రాజు, గోగు సమ్మయ్య, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి సారయ్య నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిన వారికి దాతలు సహాయం చేసి ఆదుకోవాలని ఆయన కోరారు.

## అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి

### గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్



ములుగు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఈ నెల 14న ఏర్పాటు చేసిన డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ జిల్లా కమిటీ సభ్యులు జన్ను రవి మాదిగ, మాదిగ దండోరా జాతీయ నాయకులు నెమలి నర్సయ్య మాదిగలు మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రి బాయి పూలే, జ్యోతిరావు పూలేల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. ములుగు జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రాం, కొమురం భీం, దొడ్డి కొమురయ్యల విగ్రహాలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మరాఠీ రవీందర్, నక్క బిక్షపతి, మంచు రవి, మమత, రాజ్ కుమార్, పసుల కృష్ణ మాదిగ, బొమ్మకంటి సుధాకర్ మాదిగ, మేర హక్కుల సమితి దాసు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15న వరంగల్‌లో నిరుద్యోగ మార్చ్

నెక్కొండ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

అలంకార్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ఈ నెల 15న వరంగల్‌లో జరిగే నిరుద్యోగ మార్చ్ కొరకు సన్నాహక సమావేశం బుధవారం నెక్కొండలో జరిగింది. ఈ కార్యక్రమంలో నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్, మండల బిజెపి అధ్యక్షులు సింగారపు సురేష్, అప్పలరావుపేట సర్పంచ్ వడ్డే రజిత సురేష్, అంబాల రామ్‌గోపాల్, కాసుల రత్నయ్య, మాజీ సర్పంచులు శీలం వెంకన్న, పులి ప్రసాద్, తోగరు యాకయ్య, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జమ్ముల సుధాకర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సనుముల ధర్మారెడ్డి, బీజువైఎం మండల అధ్యక్షులు కొక్కెర్ల అనిల్, బీసీ మోర్చా అధ్యక్షులు మాచర్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి లక్కిడ్రా పేరుతో సైబర్ నేరాలు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న ఎస్పి శరత్‌చంద్రపవార్

**మహబూబాబాద్, ఏప్రిల్12, ప్రభాతవార్త**

కౌన్ బనేగా కరోడ్‌పతి మోసంలో భాగంగా పేదవాడి లక్కిడ్రా గెలిచారు అంటూ ఫోన్ వచ్చిందా.. మీ అడ్రస్‌తో లెటర్ వచ్చిందా.. ఇటీవలి కాలంలో కొత్త ఐడియాలతో సైబర్ నేరాలు జిల్లాలో ఎక్కువ అవుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి శరత్‌చందప్రవార్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే వందల సంఖ్యలో సైబర్ మోసగాళ్ల వలలో చిక్కి లక్షల్లో డబ్బులు నష్టపోతున్నవారు ఎందరో ఉన్నారని అన్నారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలానికి చెందిన ఒక యువకుడు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కి రూ.20వేలు తన అకౌంట్ నుండి కోల్పోయాడని తెలిపారు. యువకునికి పేదవాడి లక్కిడ్రాలో పాల్గొనాలని లింక్ వచ్చిందని, వాట్సప్ నెంబర్‌కు వీడియోకాల్ చేసి నమ్మబలికేలా బ్యాంక్ మేనేజర్, క్యాష్‌కౌంటర్, కంప్యూటర్స్ సెటప్‌చేసి నిజంగా ఆఫీస్ నడుస్తున్నట్లు డ్రాలో గెలుచుకున్న సొమ్మును లైవ్‌లో చూపిస్తూ లింక్ పంపించి అందులో చాట్‌చేయాలని చెపుతారన్నారు. ఆ లింగ్ ఓపెన్ చేయగానే యువకుని అకౌంట్ నుండి నిమిషాల వ్యవధిలోనే డబ్బులు మాయమయ్యాయని పెర్కొన్నారు. కొత్తకొత్త ఐడియాలతో అమాయకులను బురిడికొట్టించి లక్షల్లో సొమ్మును కొళ్లగొడుతున్నారని అన్నారు. సందేహాలు, సమస్యలు ఉంటే సైబర్‌సెల్



పోలీసులను సంప్రదించాలన్నారు. ఎవరైనా మోసపోతే వెంటనే 1930నెంబర్‌కు కాల్‌చేస్తే పోలీసులు వివరాలు తీసుకొని డబ్బులు రికవరీ చేసే ప్రయత్నాలు చేస్తారని ఎస్పి శరత్‌చంద్రపవార్ పెర్కొన్నారు.

# ప్లాస్టిక్‌తో నిండిన డ్రైనేజీ

## మూడు నెలలకు ఒకసారి చెత్త తొలగిస్తున్న సిబ్బంది

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పట్టణ వాసులు



**మహబూబాబాద్, ఏప్రిల్12, ప్రభాతవార్త**

మున్సిపాలిటీలోని 32 వార్డులో డ్రైనేజి చెత్తతో పూర్తిగా కూరుకపోయింది. ప్లాస్టిక్ వ్యర్థాలతో దుర్వాసన వెదజల్లడంతో వ్యాపారస్థులు, పాదాచారులు, తీవ్ర ఇబ్బందులు చెందుతున్నారు. సమీప రైల్వే స్టేషన్‌కు ఎదురుగా ఒక పక్క మసీదు, మరో పక్క ఆలయం ఉండడంతో వచ్చే భక్తులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. స్థానికుల కథనం ప్రకారం.. బయ్యారం రోడ్ వైపు నుండి నర్సంపేట రోడ్ వైపు వెళ్లే సైడ్ డ్రైనేజికి మద్యలో కనెక్ట్ ఇవ్వకపోవడంతో కాలువ నిండి మురుగు నీరు రోడ్డుపైకి రావడంతో ఆ తడికి వాహనాలు జారి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితిపై మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. మేము ప్రతియెటా సకాలంలో అన్ని పన్నులను మున్సిపాలిటికి చెల్లిస్తుంటే వారు మాత్రం మేం చెప్పిన సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ సిబ్బంది మూడు నెలలకు ఒకసారి వచ్చి ఆ కాలువను తీయడం జరుగుతుందని తీసిన రెండు రోజుల్లోనే మళ్లీ యదాస్థితికి వస్తుందని, అందులో దోమలు, పందులు వీరవిహారం చేస్తున్నాయని వాటి వల్ల అనేక రోగాల బారిన పడుతున్నామని వారు వాపోయారు. రాజకీయ నాయకులు మాత్రం ఓట్ల సమయంలో వాడవాడన తిరుగుతారని ఇప్పుడు సమస్యలున్నాయని చెబితే అటువైపు కన్నెత్తికూడా చూడట్లేదని ఆరోపిస్తున్నారు. దుర్గందంతో షాపులకు వచ్చేవారు కూడా రాకుండా పోతున్నారని దీంతో మా వ్యాపారాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అంటున్నారు. దుకాణంలోనే ఇల్లు ఉన్నవారు మాత్రం దుర్వాసనతో రాత్ర పూట కడుపునిండ భోజనం కూడా చేయలేకపోతున్నామని, చిన్నారులకు, వృద్దులకు వ్యాదులు సొకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మసీదు పక్కనే ఉన్న సైడ్‌డ్రనేజి ఉండడంతో పవిత్ర రంజాన్‌మాసంలో ముస్లిం సొదరులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలో కొన్నిచోట్ల ఇదే తతంగం ఉంది. ఇప్పటికైనా అధికారులు చొరవతీసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# ప్రపంచ వారసత్వ దినోత్సవ ఉత్సవాలను విజయవంతం చేయాలి

## జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు జిల్లా, ప్రభాతవార్త :**

ప్రపంచ వారసత్వ దినోత్సవం (ఏప్రిల్ -18) ఉత్సవాలను పురస్కరించుకుని రామప్ప దేవాలయ ప్రాంగణంలో జరుగనున్న సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశం మందిరంలో వరల్డ్ హెరిటేజ్ దినోత్సవంలో భాగంగా జిల్లా స్థాయిలో ఇంచార్జ్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, జడ్పీవైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, రాష్ట్ర జలవనరుల సంస్థ చైర్మన్ వీరమల్ల ప్రకాష్, రామప్ప హెరిటేష్ ట్రస్ట్ కో.ఆర్డినేటర్ పాండురంగారావు, గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్‌లతో కలిసి శిల్పం, వర్ణం, కృష్ణం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ .. ఈ నెల 18న రామప్ప దేవాలయ ప్రాంగణంలో ప్రపంచ వారసత్వ ఉత్సవాలు చాలా గొప్పగా జరుగనున్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాల యొక్క ముఖ్యఉద్దేశ్యం రామప్ప దేవాలయం యునెస్కో గుర్తింపు పొందిన నేపథ్యంలో దేవాలయం యొక్క గొప్పదనాన్ని ప్రపంచ నలుమూలల వ్యాప్తింపజేయుటకు ఈ ప్రపంచ వారసత్వ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఉచితంగా వెజిటేరియన్ స్టాల్స్, హ్యాండ్ క్రాఫ్ట్ స్టాల్స్ ఏర్పాటు చేసుకొనుటకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఉదయం 10 గంటల నుండి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఉంటుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో శిల్పం వర్ణం కష్టం అనే పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైడ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీసుల శాఖల మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్, గిరిజన స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్, ఉమ్మడి ఇల్లా ప్రజాప్రతనిధులు, ఉన్నత అధికారులతో పాటు, సినీ సంగీత దర్శకులు తమన్, ముజీషియన్ శివమణి, సింగర్ కార్తీక్, బలగం సినిమా టీం రానున్నారని, సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు జరగనున్నాయని వెల్లడించారు. ఈ సందర్భంగా జల వనరుల సంస్థ చైర్మన్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య చొరవతో వరల్డ్ హెరిటెజ్‌తో పాటు క్లైమేట్ అవేర్నెస్ తీసుకురావడానికి చాలా గొప్పగా ప్రఖ్యాత రామప్ప దేవాలయం ప్రాంగణంలో ఈనెల 18న గొప్ప సాంస్కృతి కార్యక్రమాలు ప్రభుత్వం తరపున జరుపుతున్నామని ఆయన తెలిపారు. రామప్పలో ఇలాంటి కార్యక్రమాలు గొప్పగా జరపవలసిన అవసరం ఉందన్నారు. ప్రసాద్ స్కీం కింద కేంద్ర ప్రభుత్వం 15 కోట్లు దేవాలయ అభివృద్ధికి మంజూరు చేసిందని తెలిపారు. ఉష్ణోగ్రత స్థితి ఎక్కువ పెరుగుతున్నందున పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రకృతినీ కాపాడుటకు రామప్ప ఆలయ పరిసరాలలో కాలుష్యాన్ని నిర్మూలించుటకు, రామప్ప పరిసరాల చుట్టూ పర్యావరణాన్ని కాపాడవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. జిల్లా ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవింద్‌నాయక్ మాట్లాడుతూ.. వరల్డ్ హెరిటేజ్ కార్యక్రమంలో స్థానిక కళారూపాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అనంతరం ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తరపున ఐక్యరాజ్యసమితిలో జల పొదుపుపై వారు మూడు రోజులు హాజరై ప్రసంగించినందుకు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా స్థానిక ప్రజాప్రతినిధులు ఆయనకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రంమలో డిఆర్ఓ కే.రమాదేవి, జెడ్పీసీ ఈఓ ప్రసన్న రాణి, వెంకటాపూర్ జడ్పిటిసి రుద్రమదేవి, వెంకటాపూర్ ఎంపీపీ తడుక భాగ్యలక్ష్మి, పాలంపేట సర్పంచ్ బుర్రి రజిత, వెంకటాపూర్ స్పెషల్ ఆఫీసర్ జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, బిడబ్ల్యూఓ ప్రేమలత, కలెక్టరేట్ ఏఓ విజయభాస్కర్, తహసిల్దారులు మంజుల, సత్యనారయణస్వామి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్లు ఉన్న ఇబ్బందులు తప్పవా

## సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

## దుర్వాసన వెదజల్లుతున్న బస్టాండ్ ప్రాంగణం

**నల్లబెల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థా ఆయ మండల కేంద్రాలతో పాటు ప్రధాన గ్రామాలలో బస్టాండ్ సెంటర్‌లో నిర్మించి ప్రయాణికులు వేచి ఉండే విధంగా అని సౌకర్యాలు కల్పించింది. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా నల్లబెల్లి





మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణంలో ఎక్కడి సమస్కలు అక్కడనే తిష్ట వేస్తూ ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతున్న వైనం వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణంలో ఉన్న మరుగుదొడ్లకు సంబందించిన సెప్టిక్ ట్యాంకులు గత కొన్ని నెలలుగా నిండిపోవడంతో దుర్వాసన ఏర్పడి బస్టాండ్ సమీపాన గల జనాలకు దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో గత కొన్ని నెలులుగా మరుగుదొడ్లకు సంబందిత శాఖ తాలాలు వేసి అలంకార ప్రయాంగ ఉంచడంతో మహిళా ప్రయాణికులు, వృద్దులు, మల మూత్రాలకు వెళ్లాలంటే ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంటుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబందిత నర్సంపేట డిపో మేనేజర్‌కు పలుమార్లు గ్రామస్తులు, ప్రయాణికులు, ఈ సమస్యను తీసుకెళ్లినప్పటికి పట్టించుకోక పోవడం బాదాకరమన్నారు. దాదాపు ఆరు నెలల కాలం నుండి ఈ సమస్య ఉత్పన్నమవుతుందని దీంతో ఆర్టీసి బస్సులో ప్రయానం చేసే మహిళలు, వృద్దులు మండల కేంద్రానికి వచ్చే ముందు ఊరు పొలిమేరలో బస్సు ఆపి వారు మూత్రానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆరు బయట మల విసర్జన సామాజిక నేరమని ప్రచారం చేసుకుంటున్న పాలకులు మరి బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులకు సౌకర్యాలు ఎక్కడ ఏర్పాటు చేశారని బాదితులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత శాఖాధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి యుద్ద ప్రాతిపాదికన నిండిపోయిన సెప్టిక్ ట్యాంకులోని మురుగు నీటిని పూర్తిగా తొలగించి పలు కాలాల పాటు పటిష్టంగా ఉండేవిధంగా దుర్వాసన రాకుండా ఉండేవిధంగా నిర్మాణం చేపట్టి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకురావాలని గ్రామస్తులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# విచ్చలవిడిగా కార్పొరేషన్ నాలపై డబ్బాలతో కబ్జా

## ఫిర్యాదులకు స్పందించని సంబంధిత అధికారులు

## ఆక్రమణలకు సహకరిస్తున్న సూత్రధారులు ఎవరు?






**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్**

వరంగల్ మహానగరం 13వ డివిజవన్లోని సీకేఎం కళాశాల ఎదురుగా ఉన్నటువంటి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని అనుకొని ఉన్నటువంటి నాళాపై స్థానిక ప్రజాప్రతినిధుల అండతో కొందరు దర్జాగా వ్యాపారం పేరుతో రోడ్డుపై డబ్బాలు వేసుకోవడమే కాకుండా స్థానికులు ప్రశ్నించిన అడ్డుపడిన వారిపై దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని ఈ నాళా ఆక్రమణలపై గతంలో వరంగల్ బల్దియా కార్యాలయం, స్థానిక పోలీస్ స్టేషన్, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడా ఫిర్యాదులు ఇచ్చిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం కార్యాలయాలు చుట్టూ బాధితులు తిరిగి మొర పెట్టుకున్న ఫలితం మాత్రం శూన్యమని మాదిగ హక్కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు భరతపురం జాన్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా రోజురోజుకు అక్రమంగా సీకేఎం కళాశాల ఎదురుగా అలాగే ఏనుమాముల బైపాస్ రోడ్డు పక్కన దుకాణాలు, రాత్రికి రాత్రే ఎటువంటి సమాచారం లేకుండా డబ్బాలు వేస్తున్నారని ఇప్పటికే అనేక మార్లు ఫిర్యాదులు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా బల్దియా అధికారులు వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలిగే ఇలాంటి సమస్యలపైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

**బల్దియా సిబ్బంది నిర్లక్ష్యం..**

ఇటీవల సదరు బాధితులు ఈసమస్య పై బల్దియాలోని ఓ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయగా స్పందించిన ఆయన సిబ్బందికి చరవాణిలో సమస్యను వివరించి అనుమతులు లేకుండా నాలాపై అలాగే రోడ్డు పక్కన వేసుకున్నటువంటి డబ్బాలను తొలగించవలసిందిగా ఆదేశించిన్పటికీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం అంతేకాకుండా ఆమె బాధితులు ఫోన్ చేసిన కూడా లిఫ్ట్ చేయకపోవడం పట్ల బాధితులు మండిపడుతున్నారు.

# గోవుల సంరక్షణతోనే రైతుల మనుగడ



**వేలేరు ప్రభాతవార్త ఎఫ్రిల్ 1:**

గోవుల సంరక్షణతోనే భవిష్యత్‌లో రైతుల మనుగడ సాధ్యం వుతుందని, తద్వారా దేశం సుభిక్షంగా ఉంటుందని తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ అన్నారు. మండలంలో పీచర గ్రామంలో శ్రీలక్ష్మి గోశాల ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా కొడెదూడెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం వల్ల ఆరోగ్యకర సమాజం తయారవుతుందన్నారు. రైతులు గోవులను పెంచడం వలన వాటి నుండి వచ్చే పేడ, మూత్రం ద్వారా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించుకుని అధికమైన దిగుబడులు పొందవచ్చని అన్నారు. ఫెస్టిసైడ్స్ వాడడం వలన భూసారం దెబ్బతిని రానున్న భవిష్యత్ తరాలకు విషపూరితమైన నేలను అందించిన వారమవుతామని అన్నారు. అనంతరం 10 మంది రైతులకు 20 కొడెదూడలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల ప్రతర్శన రాష్ట్ర అధ్యక్షులు గాడిపల్లి రాజేశ్వరరావు, సూపరింటెండెంట్ దుర్గం రోజా, జాడి పవన్ కుమార్. ఎంపీటీసీ జల్తారి సంపత్, గోశాల ప్రతినిధులు రామంచ సుధాకర్, లక్ష్మి గ్రామ తదితరులు పాల్లొన్నారు.

# మండల కేంద్రంలో మహిళ భవణం శంకుస్థాపన

**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఎఫ్రిల్ 12:**

మండలంలోని విశ్వనాధకాలనీలో మహిళ భవణంకు స్థానిక ఎమ్మెల్యే సతీష్ బాబు, జడ్పి చైర్మన్ సధీర్ సంయుక్తంగా శంఖుస్థాపన చేశారు. విశ్వనాథ్ కాలనీ సర్పంచ్ వల్లపు ఆనిత రమేశ్ అధ్యక్షతన మహిళ భవణానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సతీష్ బాబు, జడ్పి చైర్మన్ సధీర్ మాట్లాడుతూ మహిళలు ఆర్ధకంగా ఎదగడానికి క్రమ శిక్షణతో పొదుపు సంఘాలను నడిపించుకోవాలని అప్పుడే మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల అనిత రమేశ్, జడ్పిటిసి వంగ రవి, ఎంపిడివో భాస్కర్, ఎపివో నాగరాజు, ఎబిఎం దేవానంద్, కొప్పూర్ సర్పంచ్ గద్ద రాజమణి, కొత్తూరు ఎంపిటిసి కొత్తకొండ లలిత నాగరాజు, ఎల్కతుర్తి ఎస్సై పరమేశ్, వంగర ఎస్సై వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు మార్పాటి మహెందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సతీష్



**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఎఫ్రిల్ 12:**

మండల కేంద్రంలో ముత్తారం గ్రామంలో అంబేడ్కర్ విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ శాంతి కుమార్ ఆద్వర్యంలో ఎమ్మెల్యే సతీష్ బాబు, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ఎమ్మెల్యేతో పాటు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జడ్పి చైర్మన్ సధీర్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న మహానుబావులు విగ్రహలు అలంకరణ కాదని బావి తరాలకు ఆదర్శంగా చూపాలని అన్నారు. నియోజక వర్గంలోని ధళతులకు వస్తున్న దలిత భందు దుర్వినియోగం చేసుకోవద్దని అర్దింగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల అనిత రమేశ్, జడ్పిటిసి వంగ రవి, ఎంపిపి ఎజ్రా, ముల్కనూర్ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, అంబేడ్కర్ విగ్రహదాత రేణికుంట్ల కళవతి ఎల్లయ్య, ప్రో:వీరాన్ నాయక్, పాల్గొన్నారు.

# ఖబ్రాస్థాన్ అభివృద్ధికి పది లక్షల నిధులు మంజూరు

## రాష్ట్ర రైతుబందు చైర్మన్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**వేలేరు ప్రభాతవార్త ఎఫ్రిల్ 12:**

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్దే బిఆర్ఎస్ లక్ష్యమని రాష్ట్ర రైతుబందు చైర్మన్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలో మైనారిటీలకు సంభందించిన ఖబ్రస్థాన్‌కు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన నిధుల నుండి అభివృద్ధికోసం విడుదల చేశారని కోఆప్షన్ ఆనీ తెలిపారు. ఈ సంధర్భంగా మండల జమా మసీధు కమిటీ కోసం సహాయ సహాకారాలు అందించిన ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. మండల అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి వేలేరు ఎంపిపి కేసిరెడ్డి సమ్మిరెడ్డి, జడ్పిటిసి చాడ సరిత రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మురిజె నర్సిహారావులకు మండల జమా మసీధు కమిటీ సభ్యులు మహ్మద్ బాబుమియా, ఉపాధ్యాక్షులు ఎండి తాహీర్, ఖాజా మైనొద్దీన్, అంకుశావలి, హాఫీజ్, ఎండి ఫారూఖ్ లు అభినందనలు తెలియ జేశారు.

# ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానం పలికిన బీఆర్ఎస్ నాయకులు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు కార్యకర్తలే పార్టీకి భలంగా వారికి అండగా ఉండాలనే ఉద్దేశంతో ఇంటింటా బొట్టు కార్యక్రమం ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వాన పత్రిక వరంగల్ తూర్పు శాసన సభ్యులు నన్నపునేని నరేందర్ ఆదేశానుసారం 24వ డివిజన్ కార్పొరేటర్ ఆకుతోట తేజస్వి శిరీష్ కార్యక్రమంలో పాల్గొని ఉప్పులవాడ, గోపాలస్వామిగుడి, ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది. అలాగే డివిజనల్లోని వాడలో పూర్తికాకుండా ఉన్నటువంటి పనులు పూర్తి అయిన పనుల వివరాలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంఓల స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఆకుతోట తేజస్విని శిరీష్, డివిజన్ అధ్యక్షులు పందికొండ శివరాజ్ పాల్గొన్నారు.

# సిపిపై బండి సంజయ్ చేసిన ఆరోపణలను ఖండిస్తున్నాం

## అరెస్ట్ కోణం రాజకీయంగా చూడొద్దని విజ్ఞప్తి

## రాజకీయం చేయాలంటే కేటీర్, కాంగ్రెస్ పార్టీలు ఉన్నాయి

## టీఆరెస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి



**వరంగల్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 12:**

పోలీస్ శాఖ వృత్తిలో భాగంగా వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి. రంగనాథ్‌పై అరెస్ట్ చేయడం విచారణ చేయడం జరిగిందని అంతేగాని బీజేపీ రాష్ట్ర నాయకులు బండి సంజయ్ కమీషనర్ పై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని టీఆరెస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు. బుధవారం వరంగల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేవంలో అయన మాట్లాడాతూ సీపీ రంగనాథ్ వచ్చాకనే నగరంలో క్రైం రేట్ తగ్గిందని భూకబ్జాదారులను అణిచి వేస్తున్నాడవి అన్నారు. బండి సంజయ్ రాజకీయంగా కెసిఆర్ కేటీర్, కాంగ్రెస్, పార్టీలను విమర్శించు కొవచ్చని అంతేగాని అధికారులను దూసించడం సరైన పద్ధతి కాదని అన్నారు.

పేపర్ లేకేజిలు అరెస్టులు చట్టపరిధిలోకి వస్తాయని వాటి సంగతి గౌరవం న్యాయస్థానం చూసుకుంటుందని అన్నారు. పార్టీలకు అతీతంగా విధులు నిర్వహిస్తున్న నగర సీపీని వ్యక్తిగతంగా దూసించ కూడదని సీపీపై చేసిన వ్యాక్యాలు వెనక్కి తీసుకోక పోయినా రిపీట్ కాకుండా చూసుకోవాలని వరంగల్ సామాజిక కార్యకర్తల తరుపున బండి సంజయ్ కి విజ్ఞప్తి చేస్తున్నా మని అన్నారు. ఈ సమావేశంలో పెరుమాండ్ల లక్ష్మణ్, నాగవెల్లి ప్రవీణ్, కుంభం శివ పటేల్, పులిచేరు నరేందర్, ప్రసాద్ తదితరులు పాల్లొన్నారు.

# మండలంలో జోరుగా ఇసుక రవాణా



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎఫ్రిల్ 12:**

మండల కేంద్రం నుండి వివిధ గ్రామాలకు మాకేమి భయం అన్నట్లుగా జోరుగా ఇసుక రవాణా సాగుతోంది. దీనితో తెల్లవారు జామున వివిద పనులకు బావిల కాడికి వెల్లాలంటే ఇసుక ట్రాక్టర్లతో ఎక్కడ ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందోనని ప్రజలు వాహన దారులు బయాంధోళనకు గురి అవుతున్నారు. అసలే ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారంటే ట్రాక్టర్లకు నంబర్ ప్లేట్ సరిగా లేకపోవడం మరింత భయానికి గురి చేస్తుందని, దీనికి తోడు మైనర్లు ట్రాక్టర్లు నడపుతున్నారని ఏదైనా జరగరానిది జరిగితే ఎవరి భాధ్యత అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. సంభందిత అధికారులు ఇసుక ట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇబ్బందుల నుండి ప్రజలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మన సాంప్రదాయాలు గొప్పవి.. ఇదే స్ఫూర్తితో అందరు కలిసి పనిచేయాలి

**-మత సామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్**

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :**

మతసామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్ మాసం అని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉండి అందరి శ్రేయస్సు కోసం అల్లాను ప్రార్థిస్తారని అన్నారు. మనదేశంలో సర్వమత సమ్మేళనం వివిధ సంస్కృతులు సంప్రదాయాలకు నిలయంగా ఉందని, ప్రతీ కులం మతం యొక్క సాంప్రదాయాలను గౌరవిస్తూ వాటి యొక్క విలువలకు కట్టుబడి ఉంటున్న దేశం భారతదేశంగా ఆయన అన్నారు. జిల్లాలోని ముస్లిం ఉద్యోగులకు ప్రజలకు ఆయన పవిత్ర రంజాన్ మాసం ముందస్తు శుభాకాంక్షలు తెలియచేస్తూ అన్ని కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకునేందుకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, అన్వర్, డా.సుగుణాకర్‌రాజు, డా.శ్రీనివాస్,కార్యదర్శి రవీందర్, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, ఎన్‌జీవోస్ రాష్ట్ర నాయకులు నాగబ్రహ్మాచారి, ఇన్‌చార్జి రవీందర్, కొర్నెలి యస్, బీసీవెల్ఫేర్ అధికారి రవీందర్, డా.మహేష్‌కుమారన, డా.శ్రీనివాస్, ఈ.శ్రీనివాస్, అధ్యక్షుడు హరిప్రసాద్, డా.శంకర్ నాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి




మన్సూరి, డా.కరుణాకర్‌రాజు, సీపీవో ఇస్మాయిల్, డీఎస్‌వో రోజారాణి తదితరులు రంజాన్ మాసం పవిత్రత గురించి మాట్లాడారు. కార్యక్రమానికి టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎండి.ఖాజాషరీఫ్ అధ్యక్షత వహించగా టీఎన్‌జీవోస్ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లాలోని గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ముస్లిం ఉద్యోగులు జిల్లా అధికారులు, అన్నివిభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

జనగామ వార్త

# రజతోత్సవానికి ముస్తాబవుతున్న క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల

**జనగామ రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా యశ్వంతాపూర్ లోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో మహా రజతోత్సవ కార్యక్రమం ఈనెల 13వ తేదీన జరుగనున్నట్లు కళాశాల డైరెక్టర్ ఫాదర్ టి.ఆగస్టీన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిషప్ మోస్ట్ రెవరెండ్ డాక్టర్ ఉడుముల బాల ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరవుతారని తలెఇపారు. గౌరవ అతిథులుగా జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్



ఎన్‌వీ.రమణారావు, జెఎన్‌టీయుహెచ్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.మంజూర్ హుస్సేన్ పాల్గొంటారని, ప్రత్యేక అతిథులుగా కళాశాల పూర్వ విద్యార్థి, బీహెచ్‌ఈఎల్ సీనియర్ మేనేజర్ వరంగల్ డయాసిస్ ఫాదర్ ఎం.జయపాల్, సెయింట్‌పీటర్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ ఎస్.నారాణరెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఐతే రజతోత్సవ సంవత్సరంలో భాగంగా కళాశాలలో గత కొన్ని నెలలుగా అనేక కార్యక్రమాలు జరిగాయని, వాటిలో గ్రాడ్యుయేషన్ డే, పూర్వ విద్యార్థుల సమ్మేళనం, మెగా కృతజ్ఞతార్పణ బలిపూజ వంటివి అని తెలిపారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో తమ కళాశాల రజతోత్సవం కొరకు సిద్ధపడుతుందని డైరెక్టర్ ఫాదర్ ఆగస్టీన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌వోడీలు సీఎస్ఇ రామరాజు, సివిల్ వికాస్, ఇఇఇ సవిత, ఇసిఇ ఏఎస్.రావు, మెకానికల్ కరుణాకర్, రమణ, కన్వీనర్ స్వప్న,కోకన్వీనర్ సరిత, ఎం.యాకూబ్, సంతోషకుమారి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజయ్యకు రాజకీయ భిక్షపెట్టింది కాంగ్రెస్‌పార్టీ

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**

ఎమ్మెల్యే రాజయ్యకు రాజకీయ భిక్షపెట్టిన కాంగ్రెస్‌పార్టీని విమర్శించడం సిగ్గుచేటని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ అన్నారు. బుధవారం డివిజన్‌కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 10న నియోజకవర్గంలోని సోడషపల్లిలో ఎమ్మెల్యే రాజయ్య నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ ఉనికి లేదని అసలు కార్యకర్తలే లేరని అనడం హాస్యాస్పదమన్నారు. గత ఎన్నికల్లో 62,820ఓట్లతో 31.58శాతం కాంగ్రెస్‌పార్టీ ఓటుబ్యాంకు కలిగి ఉందనే విషయాన్ని ఎమ్మెల్యే కంటికి కనిపించడం లేదా అని విమర్శించారు. ఆనాడు కాంగ్రెస్‌పార్టీలో వైఎస్ఆర్ రాజయ్యకు టిక్కెట్టు ఇస్తే కార్యకర్తలు గెలిపించిన సంగతి మరిచిపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ హయాంలోనే నియోజకవర్గానికి ఆరు రిజర్వాయర్లు, ఫ్లై ఓవర్ బ్రిడ్జి రావడం జరిగిందని, ఘన్‌పూర్ రెవెన్యూ డివిజన్ అయినా కూడా ఆర్డీవో కార్యాలయం, ఏసీపీ కార్యాలయం అద్దెభవనాల్లో ఉండడం, వందపడకల ఆస్పత్రి లేకపోవడం, లెదర్‌పార్కు లేకపోవడం ఎమ్మెల్యే రాజయ్య నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇటీవల పార్ట అగ్రనేత రాహుల్‌గాంధీ, రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన భారత్ జోడోయాత్ర విజయవంతం కావడంతో బీఆర్ఎస్ నేతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. బీఆర్ఎస్‌పార్టీ ఇచ్చిన హామీలపై గ్రామస్థాయిలో నిలదీస్తారని ఎమ్మెల్యే సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇంకొక సారి కాంగ్రెస్‌పార్టీ గురించి మాట్లాడితే ఎమ్మెల్యే రాజయ్య దోత ఊడగొడతామని హెచ్చరించారు. కాంగ్రెస్



కార్యకర్తలంతా కలిసి రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో బీఆర్ఎస్‌పార్టీని చిత్తుగా ఓడించి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చేపూరి వినోద్,జిల్లానాయకులు బేతిజైపాల్ రెడ్డి, వంగాల భాస్కర్‌రెడ్డి, నాగబండి సంతోష్,ఎల్లాగౌడ్, రామ్‌లాల్, రవి, సంపత్, కొత్తపల్లి రాజయ్య, రత్నాకర్‌రెడ్డి, సునావత్ సుమన్‌నాయక్ పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం



**దేవరుప్పుల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన అంబాల సమ్మయ్య (28) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయనతోపాటు చదువుకున్న పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన చిన్ననాటి మిత్రులు ఆయన కుటుంబానికి ఆసరగా నిలిచారు. ఈసందర్భంగా వారు వెంటనే వాట్సప్‌గ్రూపు ద్వారా కొంత నగదునుజమచేసి మొత్తం రూ.42,500లను బుధవారం సమ్మయ్య కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈసందర్భంగా వారికి అన్నివిధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తోటి స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం అందచేసిన స్నేహితులను గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో తోటకూరి మహేష్, లొడంగి రాజు, నరేష్, బబ్బూరి భూపాల్, జోగుమధు, కడియం నరష్, కొంపెల్లి శ్రీకాంత్, రెడ్డిరాజుల యాకస్వామి, చింత సురేష్, వడ్డేమధు, చింతల ప్రశాంత్, తీగల శేఖర్, శివరాత్రి శేఖర్, లొడంగి ఐలయ్య, షేక్‌హుస్సేన్, నరేష్, సంపత్, నరేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి 2021-22 కేటాయించిన లక్ష్యాలను వెంటనే పూర్తిచేయాలి

**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



జిల్లా కలెక్టరేట్ కార్యాలయ మినీ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య బుధవారం జిల్లాలోని రైస్‌మిల్లర్లు సంబంధిత అధికారులు, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత యాసంగి 2021-22 సంవత్సరంలో 1,56,179.520మెట్రిక్ టన్నుల ధాన్యం కాగా, మిల్లర్లు 95,221.805 మెట్రిక్ టన్నుతల బియ్యం 90శాతం ఫుడ్‌కార్పోరేషన్ ఆఫ్ ఇండియా, సివిల్‌సప్లయ్ కార్పోరేషన్‌లకు అప్పగించడం జరిగిందన్నారు. మిగతా 10,663.49మెట్రిక్ టన్నులుసుమారు పదిశాతం బియ్యాన్ని ఈమాసంలోపు అప్పగించాలని, లేనిపక్షంలో వచ్చే యాసంగికి ధాన్యం ఇవ్వబడదని మిల్లర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీఎస్‌వో ఎం.రోజారాణి, డీఎం సివిల్‌సప్లయ్ సంధ్యారాణి, డీటీలు ఈ.శ్రీనివాస్, దేవా, మిల్లర్లు ముత్తయ్య, బాల్దె వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బాదితుడికి క్రాంతియూత్ సభ్యుల ఆర్థికసాయం


**పాలకుర్తి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



మండలకేంద్రానికి చెందిన క్రాంతి యూత్ సభ్యుడు శివరాత్రి సోమయ్య అనారోగ్యానికి గురై తినడానికి తిండిలేక ఆస్పత్రిలో మందులు కొనడానికి డబ్బులు లేక ధీనావస్థలో ఉండి ఇబ్బందులు పడుతుండగా చూసి చలించిన క్రాంతి యూత్‌సభ్యులు సహృదయంతో ఆలోచించి అతనికి రూ.17,500అందచేశారు. ఈ కార్యక్రమంలో మహేందర్, బండి యాకన్న, గంగు శ్రావణ్‌శర్మ, ఎండి.తాహేర్, సందీప్, కమ్మగాని శ్రీకాంత్, బండి కిరణ్, కమ్మగాని సుధాకర్, ఈర్లరాజు, సాయి, బండి రాజు, వజ్రశ్రీధర్, నంగునూరి మహేష్, బండి మధు, రాజు, బెల్లి దిలీప్, వంగ అశోక్, శోభన్, అక్కినపల్లి ప్రవీణ్, రాజు, ఎండి.యాకూబ్, సలేంద్ర శంకర్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా నిలుస్తున్న ముక్కెర

**బచ్చన్నపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



నిరుపేదలకు అండగా నిలుస్తున్న ముక్కెర తిరుపతిరెడ్డి గొప్ప వ్యక్తి అని తమ్మడపల్లి గ్రామానికిచెందిన మోత్కూరి లక్ష్మీపరుశరాములు దంపతులు అన్నారు. బుధవారం మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన మోత్కూరి లక్ష్మీ పరుశరాములు దంపతుల కుమార్తె కవిత వివాహానికి ముక్కెర తిరుపతిరెడ్డి పుస్తె, మట్టెలు అందించి పేదింటి కుటుంబానికి అండగా నిలిచారని తెలిపారు. కార్యక్రమంలో మ్యాకల రమేష్, గోపాల ఆంజనేయులు, పత్తిభాస్కర్, కొమ్ము నవీన్, మ్యాకల భిక్షపతి, శ్రీకాంత్, రాజు,క్రాంతి తదితరులు బీజేపీ నాయకులు

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం

**-ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** మండలంలోని రాఘవాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వం వైద్య,ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటుచేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరుకంటి చూపుసమస్యతో బాధపడకూడదనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఆరోగ్య తెలంగాణలో భాగంగా కేసీఆర్ కంటివెలుగు కార్యక్రమాన్ని తీసుకరావడం జరిగిందన్నారు. కంటి పరీక్షలు చేసిన వెంటనే అక్కడికక్కడే రీడింగ్ గ్లాసెస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సెలవు దినాలలో తప్ప ప్రతీ వర్కింగ్ డేలో ఉదయం 9గంల నుంచి సాయంత్రం 4గంటల వరకు కంటివెలుగు క్యాంపు కొనసాగించబడుతుందని ప్రజలకు సమాచారం చేరే విధంగా విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. వందరోజుల్లో కోటిమందికి కంటి పరీక్షలు నిర్వహించాలని గిన్నిస్‌బుక్ రికార్డు సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ఉందని అందుకు



మనమందరం సామాజిక బాధ్యతతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖగట్టయ్య, సర్పంచ్‌లు కందుల శ్రీలత శ్రీనివాస్, తాటికొండ సురేష్‌కుమార్, గోవిందు ఆనందం, వార్డుసభ్యులు రేగన్‌రెడ్డి, కుక్కల రాజు, అనురాధ, వైద్యాధికారి డా.విజయ్ కిరణ్, డా.మానస, సీహెచ్‌వో కిషన్‌రావు, ఏఎన్ఎం కవిత, నాగరాణి పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలే నా బలం బలగం

**రఘునాథపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** అవిశ్రాంతంగా పార్టీకోసం నిరంతరం పనిచేసే పార్టీ కార్యకర్తలే పార్టీకి పునాదులని పార్టీకి పట్టుకొమ్మలని పార్టీ కార్యకర్తలే నా బలం నా బలగమని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన కంచనపల్లి క్లస్టర్ 1 ఆత్మీయ సమావేశం నిర్వహించగా సమావేశానికి మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కోలాటం, కళాకారులు, ఒగ్గుడోలు కళాకారులతో పెద్దఎత్తున ర్యాలీతో ఏఎస్ఆర్ గార్డెన్స్ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఆత్మీయ సమావేశం ప్రారంభానికి



ముందు ఎమ్మెల్యేరాజయ్య సీఎం కేసీఆర్ సందేశాన్ని ఆత్మీయ సమావేశ సభకు చదివి వినిపించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో, పార్టీ కుటుంబ సభ్యులతో మమేకమయ్యేందుకు కార్యకర్తల కష్టసుఖాలు తెలుసుకోవడానికి పార్టీ శ్రేణులు ఆత్మీయంగా కలుసుకోవడానికి బీఆర్ఎస్‌పార్టీ సభ్యుల ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పార్టీబలోపేతానికి కృషిచేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు బొల్లం అజయ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, డైరెక్టర్లునూనెముంతల యాకస్వామి, శివరాత్రి రాజు, రైతుబంధు సమితి అధ్యక్షులు గొరిగెరవి, నియోజకవర్గం నాయకులు నామాల బుచ్చయ్య, కేతిరెడ్డి మనోజ్‌రెడ్డి, ఆకుల కుమార్, మహిళా నాయకురాళ్లు మడ్లపల్లి సునీత, దొనికెల రమాదేవి, తిప్పారపు రమ్య, బాబురావు, మమత, కేమిడి రమ్య రాజు, వివిధగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.




## పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం

**పాలకుర్తి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో నిరుపేదలకు సీఎం సహాయ నిధి నుంచి పలు గ్రామాలకు చెందిన బాధితులకు రూ.9,54,500విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పి.నవీన్, మార్కెట్‌కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.మదారన, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య, నాయకులు మాచర్ల ఎల్లయ్య, లావుడ్య దేవానాయక్, యాకూబ్‌నాయక్, కరుణాకర రెడ్డి, ఆంజనేయులు, అయోధ్య, యాదగిరి, దేవేందర్ పాల్గొన్నారు.



## దేశానికే ఆదర్శం కంటివెలుగు

**బచ్చన్నపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** కంటివెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని నారాయణపురం గ్రామ సర్పంచ్ మానపేట రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారంజనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని నారాయణపురం గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. 18సంవత్సరాలు పైబడిన కంటిచూపు సమస్య ఉన్నవారు ప్రభుత్వం నిర్వహించిన వైద్యశిబిరాల్లో ప్రతీ ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మమత, సూపర్‌వైజర్ అనురాధ, ఉపసర్పంచ్ కాండ్రోజు మల్లేశం, పంచాయతీ కార్యదర్శి దేవిప్రసాద్, ఏఎన్ఎం ప్రసన్న, గ్రామవార్డుసభ్యులు, కోఆప్షన్ సభ్యులు, కారోబార్ ప్రభాకర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



**జఫర్‌గడ్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. ఓబులాపూర్‌లో రెండవ విడత కంటివెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా కంటివెలుగు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కంటివెలుగును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గార్లపాటి నీరజారెడినడ, ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజయ్యకు జీఎంపీఎస్ ఆధ్వర్యంలో వినతి



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యకు పలు మండలాల జీఎంపీఎస్‌నాయకులు ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోటె దేవేందర్, సాదరమేష్ మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాల తరువాత రాష్ట్ర ప్రభుత్వం రెండోవిడత గొర్రెల పంపిణి ప్రారంభం చేయడానికి పూనుకోవడం అభినందనీయం అన్నారు. గొల్లకురుమల అభివృద్ధికోసం ప్రవేశపెట్టిన ఈ గొర్రెల పంపిణీలో భాగంగా ఇప్పటివరకు సుమారు 15042మందికి 3,15,882మందికి గొర్రెలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా జిల్లాలో 4499మందికి గొర్రెలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు ఇచ్చిన యూనిట్లలో అక్రమాలు జరిగాయని ఎక్కువ శాతం మధ్యదళారులు, కొంతమంది పశువైద్యాధికారులు లాభపడ్డారని పేర్కొన్నారు. ఈసారి దళారుల ప్రమేయం లేకుండా అక్రమాలకు తావులేకుండా లబ్దిదారులకు నగదు బదిలీ ప్రవేశపెట్టాలని తెలిపారు. ఎమ్మెల్యే రాజయ్య స్పందించి అక్రమాలుజరిగితే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకపోవాలని సూచించారు. గొర్రెలకు బదులుగా నగదు బదిలీ ఇచ్చేందుకు నా వంతుగా సీఎంకు లెటర్ ద్వారా విన్నవిస్తానని తెలిపారు. కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండా వెంకటయ్య, మేకల మల్లేశ్, కరుణాకర్, రాజబీరయ్య, గొలుసుల కుమారస్వామి, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సర్పంచ్ సతీష్‌రెడ్డి ఆర్థికసాయం

**బచ్చన్నపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** మృతుడి కుటుంబానికి కొడ్వటూరు గ్రామ సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి ఆర్థికసాయం అందించారని గ్రామస్తులు తెలిపారు. కొడ్వటూరు గ్రామంలో గ్రామస్థుడైన ఎలకపల్లి చంద్రయ్య మంగళవారం రాత్రి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయంను సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## ప్రజల అంధత్వ నివారణే లక్ష్యంగా కంటి వెలుగు

**దేవరుప్పుల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ పల్లభార్గవి సుందర్‌రాంరెడ్డి, ఎంపీపీ బస్వసావిత్రి మల్లేశం అన్నారు. బుధవారం మండలంలోని నీర్మాల గ్రామంలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ, ఎంపీపీ కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల అంధత్వ నివారణే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, ఎంపీటీసీ కళ్యాణి వెంకటేష్, ఉపసర్పంచ్ అన్వర్, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో సురేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి భాగ్యరాజ్, ఫ్యాక్స్ డైరెక్టర్ కొత్త జలంధర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కోతాటి నరసింహులు, వార్డుసభ్యులు సంధ్యారాణి, నవీన్, కవిత, దయాకర్,రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గంగపుత్రలకు ప్రాధాన్యతను కల్పించాలి

**-కలెక్టర్‌కు విన్నవించిన**

**గంగపుత్ర రాష్ట్ర, జిల్లా నాయకులు**

*భూపాలపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంపటి భువన సుందర్ గంగపుత్రలు మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం చేపల చెరువులలో, చేపల వేటలో సభ్యత్వాలలో గంగపుత్రలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రి శాసన సభలో ఇచ్చిన హామీని గురించి కలెక్టర్‌కు వినతని అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున మత్స్యకార సంక్షేమ పథకాల్లో భాగంగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న మత్స్య సహకరా సంఘాలు, మహిళా మత్స్య సహకార సంఘాలు, మార్కెటింగ్ సొసైటీలు, ఇతర సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో తొలుత గంగపుత్రలకే ప్రాధాన్యత కల్పించడం గురించి జిల్లా కలెక్టర్‌కు వినతి ద్వారా విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ గంగపుత్ర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంపటి భువన సుందర్ గంగపుత్ర, ఉపాధ్యక్షుడు చేగ్గం శ్రీనివాస్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క నిఘానేత్రం 100మంది పోలీసులతో సమానం

**-రేగొండ ఎస్ఐ ఎన్.శ్రీకాంత్ రెడ్డి**

*రేగొండ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*



ఒక్క నిఘానేత్రం 100మంది పోలీసులతో సమానమని రేగొండ ఎస్ఐ ననుగంటి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం గోరి కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుదరబోయిన రజిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వివిధ సంఘాల నుండి భాగస్వాములై నిఘా నేత్రాలను గ్రామాలలో, ముఖ్య కూడలిలలో ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ సూచించారు. ఎస్ఐ తనవంతులో భాగంగా రూ.2000లను అందించగా గ్రామస్థులు ముందుకు వచ్చి సుమారు రూ.90వేలను వివిధ సంఘాల ద్వారా అందించారు. ఈకార్యక్రమంలో ఎంపిటీసీ ఎంఏ హమీద్, ఉపసర్పంచ్ నిమ్మల వెంకటేష్, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, స్నేహ యూత్ సభ్యులు, ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్‌కు ఘన సన్మానం

*చిట్యాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కట్కూరి నరేందర్‌కు పద్మశాలి వీవర్స్ వేల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. నరేందర్‌కు రాష్ట్ర స్థాయిలో ప్రాధాన్యత కల్పించడం పట్ల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సంఘం అధ్యక్షుడు ఈగ కోటేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పెద్ద ఎత్తులో హాజరై నరేందర్‌ను శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. నరేందర్ భవిష్యత్‌లో మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్, కోశాధికారి సామల రాజేందర్, నాయకులు సామల రమేష్, నాగుల రమేష్, కందుల రమేష్, చింతకింది దశరథం, కొండబత్తుల రాజేందర్, చిప్ప విశ్వనాథం, చింతకింది సుధాకర్, దొంత శ్రీనివాస్, సామల యాదగిరి, అంకం మహేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

**-బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తిరెడ్డి**

*చిట్యాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో బిసీలు అన్ని రకాలుగా వెనుకబడిపోయారని, ఓబిసీలంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందన గోవర్ధన్, జిల్లా ఇంచార్జ్ ఉగ్రగుడ్డ ప్రభాకర్‌లు అన్నారు. మండలంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగ లరాజేందర్ ఆధ్వర్యంలో పల్లె పల్లెకు ఓబీసీ మోర్చా, గడప గడపకు బిజేపి కార్యక్రమాన్ని బుధవారం ముమ్మరంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, ఎస్సీ మోర్చా నాయకుడు బట్టు రవి, సీనియర్ నాయకులు గీసా సంపత్, గుండా సురేష్, ఓబీసీ ఐటిసెల్ జిల్లా కన్వీనర్ పంచిక మహేష్, నాంపల్లి కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, నాయకులు నల్ల శ్రీనివాస్ రెడ్డి, ఆవుల ఐలయ్య, మైదం శ్రీకాంత్, అనుప మహేష్, వల్లాల ప్రవీణ్, బుర్రి తిరుపతి, చింతల రాజేందర్, కొండాల కొమురయ్య, గజనాల రవీందర్, సదానందం, గుండా మణి కుమార్, రాజేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

*పాల్వంచ, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న పలు సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక పాత ఆర్‌డీవో కార్యాలయం సమావేశ మందిరంలో రూ.1.12 కోట్ల విలువైన కల్యాణలక్ష్మీ చెక్కులను 111 మంది లబ్దిదారులు అందజేశారు. సీఎం కేసీఆర్ పేద ప్రజలకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, వృద్దులకు పెన్షన్లు, రైతులకు రైతుబంధు, రైతుబీమా, దళితులకు దళితబంధు పథకాలు అమలు చేసి గొప్ప వ్యక్తిగా కేసీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగా ప్రసాద్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, పెద్దమ్మగుడి చైర్మన్ మహిపతి రామలింగం, డైరెక్టర్లు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, బేతంశెట్టి విజయ్, సొసైటీ డైరెక్టర్ కనగాల నారాయణరావు, ఆత్మకమిటీ డైరెక్టర్ కాల్వ ప్రకాష్‌రావు, జగన్నాథపురం సర్పంచ్ అనిత, బీఆర్ఎస్ అధ్యక్షుడు మల్లెల శ్రీరాంమూర్తి, నాయకులు కొత్తపల్లి సోమయ్య, దుర్గాప్రసాద్, కుర్ర రాములు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సంబరాలు

*గణపురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*




గణపురం మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగంలో చేరి నాలుగు సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా జేపిఎస్‌లందరూ కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజేందర్, శ్రీకాంత్, హేమంత్, నవీన్, నరేష్, రాజు, షఫీ, సరిత పాల్గొన్నారు.

## సత్యాగ్రహ ధీక్షను విజయవంతం చేయాలి

**-కాంగ్రెస్ నేత గండ్ర సత్యనారాయణ రావు**

*భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*



లోక్ సభలో రాహూల్ గాంధీ అనర్హత వేటుకు నిరసనగా శుక్రవారం మంచిర్యాలలో జరిగే సత్యాగ్రహ ధీక్షను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ శ్రేణులను, కార్యకర్తలను బుధవారం కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. సత్యాగ్రహ ధీక్షకు ఏఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, తెలంగాణ ప్రదేశ్ అధ్యక్షులు, ఎంపి రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ మాణిక్‌రావు టాక్రే, ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, శ్రీధర్‌బాబు, సిఎల్పీ నేత బట్టు విక్రమార్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని రాహూత్ గాంధీకి మద్ధతు తెలుపుతూ ధీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో పిసిసి సభ్యులు నల్లూరి మధు, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, రామినేని రవీందర్, పిప్పాల రాజేందర్, తోట రంజిత్, రజనీకాంత్, గురజాల రవి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సేవలు ప్రశంసనీయం

**-ఎంపిపి దావు వినోద, జడ్పీటీసీ గొర్రె సాగర్**

*చిట్యాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

గ్రామాల అభివృద్ధి కోసం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేసిన సేవలు ప్రశంసనీయమని ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాలుగేళ్ల సర్వీసును విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిపి, జడ్పీటీసీలు హాజరై మాట్లాడారు. జేపిఎస్‌ల సమస్యలను ప్రభుత్వం త్వరలో పరిష్కరించబోతుందని తెలిపారు. ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, సూపరిండెంట్ మహమ్మద్ హూస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలి

**-మున్సిపల్ కమీషనర్ రాజు**


మరిపెడ, ఏప్రిల్12, ప్రభాతవార్త

మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమీషనర్ రాజు అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని శ్రీరామ విలాస్ బజార్ రోడ్డు విస్తరణలో భాగంగా జెసిబితో ప్రహరిగోడలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన మరిపెడ మున్సిపాలిటీ ప్రజలందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. సకాలంలో ఇంటి, నల్లా, వ్యాపార లైసెన్సులు, ఫీజులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలన్నారు. అనుమతి లేకుండా ఎవరైనా నూతన గృహాలు నిర్మించినా, అక్రమంగా నల్లాలు ఏర్పాటు చేసుకున్నా చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది వీరన్న, హస్సర్, యాకుబ్‌పాషా, జానయ్య, పాల్గొన్నారు.



## ఆలయ ఆభరణాల వెరిఫికేషన్

కురవి, ఏప్రిల్12, ప్రభాతవార్త



భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో బుధవారం జువెలరి వెరిఫికేషన్ అధికారిని అంజలిదేవి ఆధ్వర్యంలో ఈవో సత్యనారాయణకు ఇంతకుముందు ఈవో, అర్చకులు ఆలోయంలో ఉన్న వెండి, బంగారు వస్తువుల బాధ్యతను అప్పగించారు.పరిశీలన అనంతరం ఈవో సత్యనారాయణ గోల్డ్‌బాండ్, సిల్వర్‌బాండ్ క్రిందకు చేసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు అనిల్‌కుమార్‌శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోడ్రాయి వేడుకను ఘనంగా చేద్దాం

కురవి, ఏప్రిల్12, ప్రభాతవార్త



మండలకేంద్రంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అందరం కలసి ఘనంగా నిర్వహించుకుందామని నూతక్కి నర్సింహారావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. బొడ్రాయి ప్రతిష్టాపనకు అయ్యే ఖర్చు అంతా నేనే భరిస్తానని అన్నారు. దీంతో గ్రామస్తులు చప్పట్లతో మద్దతుపలికారు. ఈ కార్యక్రమంలో భాగం కావాలనే ఆలోచనతో ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు వస్తే స్వీకరిస్తామని, ఏ ఒక్కరి వద్ద వసూళ్ళు చేయడం ఉండదని ఆయన పెర్కొన్నారు. ఈ బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం మే31 లేదా జూన్ 6న అయినా ఉండోచ్చని తెలిపారు.

## బాలకార్మికులతో పనిచేయిస్తే నేరం



చిన్నగూడూరు, ఏప్రిల్12, ప్రభాతవార్త

బాలలను బడికి పంపించాలని, వారితో పనిచేయిస్తే చట్టప్రకారం శిక్షార్హులవుతారని ఎస్సై సతీష్ అన్నారు. బుధవారం మండలంలోని జయ్యారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు లైసెన్సుల తప్పనిసరిగా కలిగిఉండాలన్నారు. లైసెన్స్ లేకుండా బండి నడుపరాదన్నారు. మైనర్లకు మోటారువాహనాలు ఇవ్వరాదని ఇస్తే వారికి ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. గ్రామాలలో ఎవరు కూడా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని ఎవరైనా చట్టవ్యతిరేక శక్తులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో సైబర్‌నేరాలు ఎక్కువ అవుతున్నాయని ఎవరు కూడా ఎలాంటి ఓటిపిలు చెప్పవద్దని, ఎలాంటి లింక్‌లు కూడా ఓపెన్‌చేయెద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లూరి వెంకటర్‌రెడ్డి, జిల్లా నాయకులు వల్లూరి కృష్ణారెడ్డి, మాజీ కోపరేటివ్ బ్యాంక్ సభ్యుడు చెవుల ముత్తయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గౌడసంఘం సొసైటి అధ్యక్షుడు గునిగంటి వెంకన్న, పానుగంటి అర్జున్‌రెడ్డి,బండి వెంకన్న గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌షాపుల ద్వారా ఉచితంగా వస్తువులను పంపిణీ చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్12, ప్రభాతవార్త




పేద ప్రజలకు రేషన్‌షాపుల ద్వారా 12రకాల వస్తువులను ఉచితంగా పంపిణీ చేయాలని పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కంబాలపల్లి, సండ్రలగూడెం, రంగసాయిపేట, జమాండ్లపల్లి గ్రామాలలోని రేషన్‌షాపుల వద్ద పేదకుల ఉచితంగా వస్తువులను పంపిణీ చేయాలని ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాయితీలు కార్పోరేటర్‌లకు కాకుండా పేదోడికి ఇవ్వాలన్నారు. తమ డిమాండ్‌లు నెరవేరేవరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామగ్రామాన పేదలందరితో కలసి ప్రచారం చేయనున్నట్లు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ, లక్ష్మి, వెంకటమ్మ, ఉప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్12, ప్రభాతవార్త



అణగారాని వర్గాల కోసం పోరాడి తమ జీవితాలను పేద ప్రజల కోసం అర్పించిన మహాత్మజ్యోతిరావుపూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ల జయంతి ఉత్సవాలను గ్రామగ్రామాన నిర్వహించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంతో ఏమాత్రం సంబంధంలేని జాతీయ జెండాను వ్యతిరేకించి భారతదేశ రాజ్యాంగం ఈదేశానికి పనికిరాదని ప్రకటించిన ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లోనే బీజేపీ నేడుకేంద్రంలో అధికారంలో ఉందని అన్నారు. కార్మికుల పొట్టలు కొట్టి కార్పోరేటర్‌ల బొజ్జలు నింపుతుందని, దళిత గిరిజన జనాభా ప్రకారం రావాల్సిన నిధులు రాకుండా ఎస్సి, ఎస్టి సబ్‌ప్లాన్ చట్టాన్ని నీతిఆయోగ్‌పేరిట నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ, నరేష్, సాయి, మురళి, యుగందర్, సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 160క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

జఫర్‌గఢ్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో అక్రమంగా పీడీఎస్ బియ్యం రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు జఫర్‌గఢ్‌పోలీసులతో కలిసి టాస్క్‌ఫోర్స్ పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ గుగులోతు నర్సింహా, మాలోతు సుమన్, కమ్మదారి నవీన్, కమ్మదారి మల్లేశ్, దేవిమహేష్, తేజావత్ ప్రకాష్ వీరందరు కలిసి జఫర్‌గఢ్ మండలం చుట్టుపక్కల గ్రామాల నుంచి పీడీఎస్ రైస్ కొనుగోలు చేసి ఉప్పుగల్ గ్రామంలోబియ్యం పంపించి యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం ముడావత్ నర్సింహారావు పుట్టగూడ తండాకు అధిక ధరకు తరించి లబ్దిపొందినట్లు తెలిపారు. అంతేగాకుండా వీరితోపాటు రేషన్ బియ్యం కొనుగోలు చేసిన కొందరు పరారీలో ఉన్నారని ముడావత్ నర్సింహ, పుట్టగూడ తండారాజాపేట మండలం యాదాద్రి భువనగిరి జిల్లా గుగులోతు రాజు, గుగులోతు రామచంద్ర పరారీలో ఉన్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం వాహనంతోపాటు ఐదు మొబైల్ ఫోన్‌లను స్థానిక పోలీసులకు అప్పగించడం జరిగిందన్నారు. కార్యక్రమంలోఏసిఐ మాధవ్‌గౌడ్, ఎస్ఐ శ్రీనివాసరావు, వి.లవణ్‌కుమారన, నిస్సార్‌పాషా, శరత్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ప్రజల వద్దకు పాలన

**-ఎమ్మెల్యే శంకర్‌నాయక్**



మహబూబాబాద్, ఏప్రిల్12, ప్రభాతవార్త

గత పాలకుల పాలనలో ప్రజలు చెప్పులు అరిగేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా పనులు జరిగేవి కావని తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రజల వద్దకే పలన అందుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. అభివృద్ధి పనుల ఎంపికలో భాగంగా బుధవారం పట్టణంలోని 14వ వార్డులో పర్యటించి వీధివీధి తిరుగుతూ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని వారి సమక్షంలోనే అభివృద్ధి పనులను ఎంపిక చేశారు. ప్రజలు అందరు సహకరిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఏ ఒక్క సమస్యను వదిలిపెట్టకుండా ప్రతి సమస్యను పరిష్కరించి మున్సిపాలిటీని అభివృద్ధిపథంలో నడిపిస్తామన్నారు. దీనికి ప్రజలందరు కలసిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గద్దె రవి, గోగుల రాజు, చిట్యాల జనార్ధన్, చెట్ల కుమార్, నవీన్, ఉపేందర్, ఉమేష్, దౌలగర్ శంకర్, బత్తుల సారయ్య, జన్ను మహేందర్, బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ బహుమతుల ప్రదానం



మరిపెడ, ఏప్రిల్12, ప్రభాతవార్త

కస్తూర్బాగాంధీ స్కూల్లో ఎస్ఎఫ్ఐ మరిపెడ మండలకమిటీ ఆధ్వర్యంలో గత మార్చి25న పదోవతరగతి విద్యార్ధులకు టాలెంట్‌టెస్ట్ నిర్వహించడం జరిగిందని వీరబాబు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం టాలెంట్‌టెస్ట్ విజేతలకు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జనార్ధనాచారి చేతులమీదిగా బహుమతులు ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు. మొదటి బహుమతి డి.రమ, ద్వితీయ బహుమతి విహారికలు గెలుచుకున్నారు. అనంతరం జనార్ధనాచారి మాట్లాడుతూ.. విద్యార్థులకు సమాజంపై అవగాహన ఉండాలని, చదువు అంటే భయాన్ని వీడి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ మాధవి మాట్లాడుతూ.. పదోతరగతి విద్యార్థుల టాలెంట్‌ను వెలికితీయడం కోసం టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మానవ సంబంధాలకు సజీవ సాక్ష్యం 'బలగం'

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



మానవ సంబంధాలకు సజీవ సాక్ష్యం బలగం చిత్రం అని ఎస్సై గండ్రాతి సతీష్ అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో సర్పంచ్ శీలం లింగన్నగౌడ్ ఆధ్వర్యంలో బలగం చిత్రాన్ని ప్రదర్శించారు. కొన్నేళ్లక్రితం గ్రామాల్లో తెరలపై సినిమా ప్రదర్శనలకు గ్రామస్థులు తరలివచ్చి సినిమా ఆసాంతం వీక్షించి అనుభూతులను తోటి గ్రామస్థులతో కలబోసుకునేవారని గుర్తుచేశారు. ఇలాంటి సినిమాలు మరిన్ని రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాగాయకుడు గిద్దె రాంనర్సయ్య, బొలగాని శ్రీనివాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత

### - ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్

ముత్తారం, ప్రభాతవార్త.



మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత ముత్తారం ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ అన్నారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ సమీపంలోని ఫారెస్ట్ భూమిలో ఉపాధి హామీ పనుల కింద నాటిన మొక్కలను ఆయన బుధవారం పరిశీలించారు. కొన్ని మొక్కలు చనిపోయిన ఉండటాన్ని గమనించి, పనులు నిర్వర్తిస్తున్న వారికి సూచించారు. వేసవి దృష్ట్యా నిత్యం మొక్కలను నీటిని పట్టాలని, ఈ నెల చివరికల్లా మొక్కలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహించరాదని, మానవాళి మనుగడకు మొక్కలు ప్రముఖ పాత్రను పోషిస్తాయని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సముద్రాల రమేష్, ఎంపిఓ వేణుమాదవ్, ఈసి రాజేశం, టెక్నికల్ అసిస్టెంట్ ఓంకార్, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి మనోజ్, ఫీల్డ్ అసిస్టెంట్ మమత ఉన్నారు.

## లింగన్నపేటలో పల్లెపల్లెకు ఓబిసి ఇంటింటా బిజెపి ప్రచారం

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో బుధవారం పల్లెపల్లెకు ఓబిసి ఇంటింటికి బిజెపి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గం కోఆర్డినేటర్ మేకార్తి శ్రీనివాస్, మండల కోఆర్డినేటర్ బోదాసు స్వామి, సీనియర్ నాయకులు తంగళపల్లి ప్రభాకర్, బంగారపు దేవేందర్, సుద్దాల దేవయ్య, బెండ శ్రీను, సోమ శేఖర్, రుత్వికు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేశనపల్లిలో శ్రీపాద రావు వర్ధంతి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత శ్రీపాద రావు 24వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని శ్రీపాద రావు విగ్రహం వద్ద ఈ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

## పిఆర్సీ అమలుకై కమిటీ ఏర్పాటు చేయాలి

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త




నూతన పీఆర్సి అమలుకై కమిటీ ఏర్పాటు చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు కె.సుధాకరాచారి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. పాత పీఆర్సీ గడువు ఈ ఏడాది జూన్‌తో పూర్తికానుందని జూలై 1 నుండి కొత్త పీఆర్సి అమలుకు నేటికి కమిటీ నియమించకపోవడం శోచనీయం అన్నారు. పదోన్నతులు, బదిలీలు లేక ఉపాధ్యాయులు ఒకే ప్రాంతంలో ఏళ్లతరబడి పనిచేయాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. ఇచ్చిన హామిలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో చంద్రప్రకాష్, యాకుబ్‌రెడ్డి, యాకయ్య, చంద్రమౌళి, సిహెచ్ రమేష్, హరికృష్ణచారి, శ్రీనివాస్, ప్రభాకర్‌రావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న హుండీ ఆదాయం 36 లక్షలు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ రాజన్న ఆలయానికి హుండీ ద్వారా 36 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. గతంలో భక్తులచే వేయబడి భద్ర పరిచిన చిల్లర నాణె ములను బుధవారం ఆలయం ఓపెన్ స్లాబులో లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపులో 36 లక్షల 22 వేల 500లు ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

## రాజన్న అన్నదాన ట్రస్ట్‌కు లక్ష విరాళం

వేములవాడ, ప్రభాతవార్త :




వేములవాడ వాస్తవ్యులైన తాటికొండ రాజయ్య దంపతులు రాజన్న అన్నదాన ట్రస్ట్‌కు లక్ష రూపాయలను విరాళంగా అందించారు. బుధవారం తాటికొండ రాజయ్య దంపతులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ఈవో కృష్ణప్రసాద్‌కు లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

## దేవదుర్గ్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా ఎస్.కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిజెపి ఎస్సీ మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్‌ను కర్ణాటకలోని దేవదుర్గ్ నియోజక వర్గ ఎన్నికల ఇన్‌ఛార్జిగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జెడ్పి నడ్డా నియమించారు. తెలంగాణకు చెందిన 20 మంది బిజెపి నేతలకు వివిధ నియోజక వర్గ ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. మోర చ జాతీయ కార్యదర్శిగా, కర్ణాటక రాష్ట్ర ఇన్‌ఛార్జిగా గత మూడేళ్లుగా పని చేస్తున్న ఎస్.కుమార్, అక్కడి 36 ఎస్సీ నియోజక వర్గ కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూనే దేవదుర్గ్‌లో పూర్తిగా ఇన్‌ఛార్జిగా వ్యవహరించాలని రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆదేశించారు.

# తొర్రూరు వార్త

## పంటనష్ట పరిహారాన్ని అందచేయాలి

నెల్లికుదురు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



ఆకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారాన్ని అందచేయాలని కాంగ్రేస్ పార్టీ ఓబిసి సెల్ మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆకాల వర్షాలు కురిసి దాదాపు నెల రోజులు కావస్తున్న ఇంతవరకు ఏ రైతుకు పంట నష్టాన్ని అందివ్వలేదన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ స్వయాన రైతుల పంటను పరిశీలించి ఎకరాకి రూ.10వేలు ఇస్తామని ప్రకటించారన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ పంటలను పరిశీలించి, ప్రకటించినా ఇంతవరకు అమలు కాకపోవడం బాదాకరం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే రైతులను నష్ట పరిహారం అందించాలని కోరారు.

## భక్తి మార్గంతోనే సమాజంలో శాంతి

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



భక్తి మార్గంతోనే సమాజంలో శాంతి నెలకొంటుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం స్థానిక రాజేష్ థియేటర్ సమీపంలో పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే బభూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గ పరిధిలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతోపాటు అష్టఐశ్వర్యాలను కల్పించి చల్లగా చూడాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. ఆలయ నిర్మాణంలో తనవంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మంచికట్ల దయాకర్, మేకల సదానందం యాదవ్, నాయకులు పిఎస్.అమరేందర్, అచ్చ వేణు, తానిపర్తి గోపాల్ రావు, అడప శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావణ్, అందె సదానందం, మైస రాజేష్, నీలారపు రవి, వంగ వీరాస్వామి, బండ రాము, మంథని సంపత్ తదితరులున్నారు.

## అవకతవకలపై విచారణ చేపట్టాలని లోకాయుక్తలో ఫిర్యాదు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నగర పాలక సంస్థలో వాహనాల కొనుగోలు విషయంలో జరిగిన అవకతవకలపై విచారణచేయాలని కోరుతూ లోకా యుక్తలో ఎఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కపురి సూర్య ఫిర్యాదు చేశారు. ఈ అవకతవకల్లో టిఎస్ అగ్రోస్, ఎస్‌డిఎస్ టెక్నాలజీస్‌పై క్రిమినల్, చీటింగ్ కేసులు నమోదు చేయాలని, అలాగే ఎస్‌డిఎస్ టెక్నాలజీస్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. నగర పాలక సంస్థలోవాహనాల కొనుగోలులో ఇంత అవినీతికి పాల్పడిన అధికారులపైన కానీ, మధ్యవర్తిత్వం వహించిన టిఎస్ ఆగ్రోస్, ఎస్‌డిఎస్ టెక్నాలజీస్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంను నిరసిస్తూ ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 15న ఒక్క రోజు నిరాహార దీక్ష చేస్తామని అన్నారు.

# అడ్డగోలు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు



**పొంగులేటి, కోరం కనకయ్య అనుచరులు**

బయ్యారం, ఏ ప్రిల్ 12, ప్రభాతవార్త

ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి, జెడ్పీటీసి కనకయ్యలపై అడ్డగోలు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని, మార్కెట్ చైర్మన్ హరిసింగ్‌కు వారిని విమర్శించే స్థాయి లేదని పొంగులేటి, కనకయ్య అనుచరులు ధ్వజమెత్తారు. బయ్యారం మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కోరెం కనకయ్యను జెడ్పీటీసిగా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న హరిసింగ్ ముందుగా హరిప్రియను ఎమ్మెల్యేగా రాజీనామా చేయించాలన్నారు. భూదందాల విశయంలో ఎవరేమిటనేది నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. ఎవరి సంపాదన ఏ స్థాయిలో ఉందో ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ప్రతి క్షణం ప్రజల కోసం పరితపించే మాజీ ఎంపి పొంగులేటి గురించి మాట్లాడే అర్హత మీకు లేదన్నారు. పొంగులేటి సత్తా ఏమిటో ఖమ్మంలో బిఆర్ఎస్ సభ పెట్టిన సిఎం కెసిఆర్‌కే తెలుసన్నారు. గిరిజనుల ఓట్లతో గెలిచిన మీరు ఆ గిరిజనులకు ఏమి చేసారో అందరికి తెలుసునన్నారు. నియోజకవర్గానికి సీతారామ ప్రాజెక్టును తేవడంలో చూపిన అసమర్థతను ప్రజలు గమనిస్తున్నారన్నారు. కోరం కనకయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రజల కోసం ఏవిధంగా పని చేసారో ఇప్పుడు మీరేవిధంగా సేవలందిస్తున్నారో ప్రజలందరికి తెలుసన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకొని మాట్లాడుతున్న మాటల్లో నిజం ఏమాత్రం ఉందో ప్రజలకు తెలుసన్నారు. ఈ సమావేశంలో రెంటాల బుచ్చిరెడ్డి, పోలె వెంకటేశ్వర్లు, రమణమ్మ, రమేష్, భధ్రయ్య, సుమన్, లింగయ్య, సోమేష్, గోపాల్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

# సీపీ రంగనాథ్‌పై అనుచిత వ్యాఖ్యలు తగదు

కేసముద్రం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త




వరంగల్ పోలీస్ కమీషనర్ రంగనాథ్‌పై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతమాత్రం తగదని నేషనల్ హ్యూమన్‌రైట్ ్స జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష ్ణువర్ధన్ అన్నారు. వరంగల్ సిపిగా భాధ్యతలు చేపట్టిన నాటి నుండి రంగనాథ్ పేద ప్రజల పక్షాన పని చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ మేరకు సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. చట్టం తన పని తాను చేస్తుందని, చట్టం ముందు అందరూ సమానమేనన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధులు న్యాయపరంగా పోరాడాలి తప్ప చట్టానికి లోబడి పని చేస్తున్న అధికారులపై వ్యక్తిగత దూషణలకు పాల్పడి వారి మనోభావాలను దెబ్బతీయడం తగదన్నారు. సిపి రంగనాథ్‌పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కు తీసుకోవాలని, ఆయనకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాగబెల్లి వెంకటేష్, నరేష్, సూరజ్, నాగరాజు, రమేస్, వెంకన్న, నరసింహ పాల్గొన్నారు.

## బస్టాండ్ సెంటర్‌లో చలివేంద్రం ఏర్పాటు




గూడూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

వేసవి తీవ్రత పెరుగుతున్న తరుణంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో గ్రామపంచాయతి ఆధ్వ ర్యంలో చలివే ంద్రం ఏర్పాటు చేసారు. ఈ చలివేంద్రాన్ని బుధవారం తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎస్ఐ రాణాప్రతాప్‌లు ప్రారంభించారు. బస్టాండ్ సెంటరే కాకుండా వ్యాపార కూడలిగా ఉన్న చోట వేసవిలో ప్రజల దాహార్తిఅవసరాలను ధృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఎస్ఐ దిలీప్, సర్పంచ్ రమేష్‌నాయక్, ఎంపిటిసి కత్తి స్వామి, పెసా కార్యదర్శి సమ్మక్క, వార్డు సభ్యులు కొమ్మాలు, రవి, పంచాయతి కార్యదర్శి భీమా, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగ పిల్లలకు సరుకుల పంపిణి

గూడూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త




లోడి సాంఘీక సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దివ్యాంగ పిల్లలకు నిత్యావసర సరుకులు, సిరి ధాన్యాలు పంపిణి చేసారు. ఈమేరకు బుధవారం గూడూరులో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగ పిల్లలకు సంస్థ డైరెక్టర్ విజయ్‌పాల్‌రెడ్డి చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ మళ్లీ విజృంభిస్తున్న ప్రస్తుత తరుణంలో దివా ్యంగ పిల్లలు ఈ వైరస్ బారిన పడకుండా పోషకాహారం తీసుకునే క్రమంలో నిత్యావసర సరుకులు అందజేస్తున్నట్లు తెలిపారు. సిరి ధాన్యాల వాడకాన్ని పెంచుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు. మొత్తం 35 మంది పిల్లలకు ఈ సరుకుల పంపణి చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కుసుమ సురేష్, కర్ర పిచ్చిరెడ్డి, కోల యశోద పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

గూడూరు, ఏ ప్రిల్ 12, ప్రభాతవార్త



వ యూ ర ం వ యూ ల గ్రామాలకు చెందిన యువత ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సది ్వనియోగం చేసు కోవాలని గూడూరు ఎస్ఐలు రాణాప్రతాప్, దిలీప్‌లు కోరారు. మండలం లోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురం, నేలవంచ ఆదివాసీ గ్రామాలను బుధవారం వారు సందర్శించి ఆయా గ్రామస్తులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలను చదివించి వారికి మంచి భవిశ్యత్తును అందించాలని కోరారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ ధృష్టికి తీసుకురవాలన్నారు. 100 డయల్ గురించి అవగాహన కలిగించారు. మావోయిస్ట ుల కదలికల సమాచారం తెలిస్తే వెంటనే తమకు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన వారు తమ గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి పోలీసు అధికారుల ధృష్టికి తెచ్చారు.

## ఉపాధిహామి పథకం కూలీల సంఖ్యను పెంచాలి

దుగ్గొండి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం కూలీల సంఖ్యను పెంచాలని ఏపిడి వసుమతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుదవారం ఉపాధిహామి పథకంపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వలుసలను నివారించి ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. గ్రామాల్లో పనులను ఎంపిక చేసుకోవాలన్నారు. పని ప్రదేశాల్లో మౌళిక వసతులు కల్పించే విధంగా చేయాలన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీ ఉపాధిహామిలో కూలీలుగా పనులు చేయాలన్నారు. బినామి పేర్లు మస్టర్‌లో నమోదు చేయవద్దన్నారు. ఉపాధిహామి సిబ్బంది కూలీల సంఖ్యను పెంచేవిధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఏపివో శ్రీనివాస్, సీసీ రాజు, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, ప్రదీప్‌కుమార్, సంతోష్, వినోద్, అశోక్, రాజేంద్రప్రసాద్ దిలీప్, ఆనందకుమార్, యాస్మిన్, రజియా, కావ్య, మంజుల, స్రవంతి, సమ్మయ్య, రాజు, బాలునాయక్, నర్స య్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల కాంగ్రెస్ సభకు తరలిరావాలి

మహబూబాబాద్, ప్రభాతవార్త ప్రతినిధి

ఎఐసిసి నేత రాహుల్‌గాంధీపై తప్పుడు కేసులు పెట్టి ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ప్రజాస్వామ్యంపై బిజెపి చేస్తున్న దాడికి నిరసనగా ఈనెల 14న మంచిర్యాలలో నిర్వహిస్తున్న కాంగ్రెస్‌పార్టీ భారీ బహిరంగ సభకు జనం పెద్దెత్తున తరలిరవాలని ఎఐసిసి ఆదివాసీ వైస్‌చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ పిలుపునిచ్చారు. ఈ భారీ బహిరంగ సభకు కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్‌ఖర్గే హాజరు కానున్నారని, రాష్ట్రంలోని యావత్ ప్రజాస్వామ్యవాదులు, రాజ్యాంగ పరిరక్షణ కోరుకునే వారు పెద్దెత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బెల్లయ్యనాయక్ కోరారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాడాలి

కేసముద్రం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



కారి ్మకులు తమ హక్కుల కోసం పోరాటాలు చేయాలని ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు ఎం నాగేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. కేసముద్రం మార్కెట యార్డులో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాటా ్లడారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల అసంఘటితరంగ కార్మికులకు పని గ్యారంటీ, పని హక్కు లేని పరిస్థితి నెలకొని ఉందన్నారు. హక్కుల పరిరక్షణ కొరకు విప్లవ ట్రేడ్‌యూనియన్లలో పని చేసే కార్మికులు సంఘ నాయకత్వాన హక్కుల సాధన కొరకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. మేడేను కార్మికులు పెద్దెత్తున జరుపుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇఫ్టూ నాయకులు బట్టమేకల రాజు, శివారపు శ్రీధర్, మిట్టగడుపుల వెంకన్న, బండి రాజు,పయ్యావుల అనిల్, జిలకర బాబు, బిచ్చ తదితరులు పాల్గొన్నారు.

## 15న జరిగే ఛలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జనగామ టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

భారతీయ జనతాపార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి ఈనెల 15న జరుగు నిరుద్యోగ మార్చ్ ఛలో వరంగల్ పోస్టర్‌ను బుధవారం ఆయన స్వగృహ ఆవరణలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా దశమంత్‌రెడ్డి మాట్లాడుతూ టీఎస్‌పీఎస్‌సీ జరిగినటువంటి లీకేజీకి బాధ్యత వహిస్తూ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ వెంటనే రాజీనామా చేయాలని, అదేవిధంగా టీఎస్‌పీఎస్‌సీ దరఖాస్తు చేసుకున్న నిరుద్యో గులకు లక్షరూపాయలు తక్షణ వారి అకౌంట్‌లో వేయాలని, లీకేజీపై హైకోర్టు సిట్టింగ్‌జడ్జి చే న్యాయవిచారణ జరిపించాలని ప్రధానమైన డిమాండ్లతో చలో వరంగల్ కార్యక్రమం చేపట్టడంజరిగిందన్నారు. దీనిని విజయవంత చేయాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సౌడరమేష్, శివరాజ్‌యాదవ్, యువమోర్చ అధ్యక్షులు మహిపాల్, యువమోర్చ జిల్లానాయకులు కార్తిక్, పాలకుర్తి అసెంబ్లీ కోకన్వీనర్ కోటి తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు.. ముగ్గురిపై కేసు నమోదు

నల్లబెల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న స్థావరాలపై పోలీస్ ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు చేసి ముగ్గురిపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలోని మూడు చెక్కలపల్లి సమీప తండాలో బుదవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ సురేష్‌నాయక్ కథనం ప్రకారం మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామంలో అక్రమంగా గుడుంబా తయారి జరుగుతుందని విశ్వాసనీయ సమాచారంతో పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా బుదవారం దాడులు జరిపామని ఇందులో 20 లీటర్ల గుడుంబా, 300ల లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకొని ద్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామానికి చెందిన గుగులోతు కిషన్, భూక్య మంగమ్మ, గుగులో శ్రీదేవిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేష్‌నాయక్ పేర్కొన్నారు. ఈ దాడులలో పోలీస్, పాల్గొన్నారు.

## వాహనాల వేలం ద్వారా రూ.8.79 లక్షల ఆదాయం

గూడూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

గూడూరు ఎక్సైజ్ కార్యాలయంలో సీజ్ చేసి ఉన్న వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.8.79 లక్షల ఆదాయం సమకూరినట్లు సిఐ భిక్షపతి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 11న వాహనాల బహిరంగ వేలం నిర్వహించగా 26 వాహనాలు వేలంలో అమ్ముడుపోయినట్లు తెలిపారు. రెండు టవేరాలు, ఒక కారు, ఒక లేలాండ్ ట్రాలీ, ఆటోతో పాటు 21 ద్విచక్రవాహనాలు ఈ వేలం ద్వారా అమ్ముడుపోయినట్లు తెలిపారు. అమ్మకం ద్వారా రూ.7.59 లక్షలు రాగా జిఎస్‌టి రూపంలో రూ.1.20 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆయన తెలిపారు.

# టీఎన్జీవోస్ డైరీ-2023 ఆవిష్కరించిన మంత్రి

## రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగులే కీలకం

## త్వరలో ములుగులో టీఎన్జీవోస్ భవనం

## స్త్రీ శిశు,గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్



**ములుగు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**
తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీవోస్) జిల్లా శాఖ డైరీ 2023ని స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత వ్యవతి రాథోడ్ హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ చైర్మన్ మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్ ఆవిష్కరణలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మ ంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ దేశంలోనే అతి తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణను తీసుకురావడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో టీఎన్జీవోస్ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలంలో త్వరలోనే భూమి పూజ చేసుకుందామని మంత్రి హామీ ఇచ్చారు. నూతనంగ ఏర్పడిన ములుగు జిల్లాకు కేటాయించిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి నిధులను అమలు చేయడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు. జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లతో పాటు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్నారని ఆమె ఈ సందర్భంగా ఉదో వ్యగుల కృషిని కొనియాడారు. ఉద్యోగులు చేసిన కృషి ఫలితమే ఇటీవల ములుగు జిల్లాకు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి అవార్డులు రావడం జరిగిందని అన్నారు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి అవార్డుల ఎంపికలో పనిచేసిన ఉద్యోగులను ఆమె అభినందించారు. టీఎన్జీవోస్ సంఘం ఆధ ్వర్యంలో ములుగు జిల్లాలో పలు కార్యక్రమాలు చేపడుతున్నారని, అటు ఉద్యోగులకు ఇటు ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న సంఘం సేవలు హర్షణీయమని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్, ములుగు జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్, జిల్లా కార్యదర్శి పోలు రాజు, వైస్ ప్రసిడెంట్ కుమార స్వామి, మహిళా విభాగం అధ్యక్షురాలు చైతన్య, సహా కార్యదర్శులు శ్రీవాణి, శ్రీధర్, ఆర్గనైజింగ్ సె క్రటరీ విద్యాసాగర్, కార్యవర్గ సభ్యులు రఘు, టీఎనీ జవోస్ మహిళా విభాగం కమిటీ సభ్యులు సరిత, జిల్లా ఉద్యోగులు పాల్గొన్నారు.

# మొరానికి బదులు మట్టి...

## మామూళ్ల మత్తులో అధికారులు

**టేకుమట్ల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**
టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట నుండి కుందనపల్లి వరకు ఇటీవల కాలంలో తారు (డాంబర్) రోడ్డు నిర్మాణం నామమాత్రంగానే పూర్తి చేశారు. అట్టి రోడ్డుకు ఇరువైపులా గట్టి మొరంతో రోడ్డును పూర్తి చేయాల్సింది పోయి డంపింగ్ యార్డ్‌లో చెత్తాచెదారం, మట్టి పోస్తూ ఇరువైపులా చదును చేస్తూ రోడ్డు పనులను మమ అనిపిస్తున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మొరానికి బదులు మట్టి....రాఘవరెడ్డిపేట నుండి కుందనపల్లి వెళ్లే రహదారి నిర్మాణంలో తారు ( డాంబర్ ) రోడ్డుతో పాటు ఇరువైపులా నాణ్యమైన మొరం పోసి రోడ్డు నిర్మాణం చేయాలని సంబంధిత రోడ్డు టెండర్‌లో ప్రభుత్వ నిబంధనలు ఉన్న నిబంధనలకు విరుద్ధంగా, తన ఇష్టానుసారుగా గుత్తేదారు (కాంట్రాక్టర్) రోడ్డు పనులు పూర్తి చేస్తున్నారని, రాఘవరెడ్డిపేట నుండి కుందనపల్లి వరకు నిర్మించిన రోడ్డు నల్లరేగడితో నేల ఉందని, అట్టి రోడ్డు పై వర్షాకాలంలో ఎదురుగా వచ్చే వాహనానికి సైడ్ ఇవ్వాలంటే మట్టి రోడ్డు జారి పడి ప్రమాదాలకు గురైన దాఖలాలు అనేకం ఉన్నాయని, గత సంవత్సరంలో గుమ్మడవల్లి క్రాస్ రోడ్డు వద్ద వర్షం పడిని తర్వాత ఎదురుగా వచ్చే లారీకి సైడ్ ఇచ్చే క్రమంలో ద్విచక్ర వాహనదారుడు జారి లారీ కిందపడి అక్కడికక్కడే మరణించాడు అని మండల ప్రజలు చర్చించుకుంటారు. గతంలో జరిగిన సంఘటన మరువకముందే నూతనంగా నిర్మించిన రోడ్డుకు ఇరువైపులా నాణ్యమైన మొరం కాకుండా నాసిరకం మట్టిని పోస్తున్నారని రాబోయే వర్షాకాలంలో ఎన్ని ప్రమాదాలు జరుగుతాయో అని చుట్టు పక్కల గ్రామాల వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

**మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు...**



రాఘవరెడ్డిపేట నుండి కుందనపల్లి వరకు నిర్మించిన తారు (డాంబర్) రోడ్డులో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని, శిథిలమైన (గుంతల మయం ) అయిన రోడ్డును పూర్తిగా తొలగించి నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం చేయాలనే నిబంధనలు ఉన్నప్పటికి నిబంధనలు ఉల్లంఘించి రోడ్డు నిర్మాణం చేపట్టిన సంబంధిత శాఖ అధికారులు నిర్మాణం పనులు జరిగేటప్పుడు పర్యవేక్షించ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మామూళ్ల మత్తులె తూలుతూ ఉన్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు ఇరు వైపుల పోస్తున్న మట్టి పనులను రద్దు చేసి పుణ్యమైన మొరం పోయిస్తూ రోడ్డును పూర్తి చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి ధ్రువీకరించాలి



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్న అనంతరం ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటరు వివరాలను మరోసారి పరిశీలన చేసి ధ్రువీకరించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుంచిప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవికిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో ఓటరు జాబితాలో పీఎస్ఈ ఎంట్రీ ధ్రువీకరణ, ఓటరు ఎపిక్ కార్డుల జారీ, బూత్‌లెవల్ అధికారుల నియామకం అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లోజిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ ఫోటో సిమిలర్ ఎంట్రీ మొదటి దఫా కింద క్షేత్రస్థాయిలో తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన, మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ ఓట్ల జాబితానుంచి తొలగించామని, తొలగించిన ఓట్లకు సంబంధించి సంపూర్ణ సమాచారం తమవద్ద అందుబాటులో ఉండాలని, తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అవసరమైన డాక్యుమెంట్లు ఉన్నాయో లేవో ధ్రువీకరించాలని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితా రూపకల్పనలో బూత్‌స్థాయి అధికారులు కీలకపాత్ర పోషిస్తారని, ప్రైవేటు వ్యక్తులను బూత్‌స్థాయిఅధికారులుగా నియమించవద్దని, ఎక్కడైనా అలా ఉంటే ఏడురోజులలో తొలగించి ప్రభుత్వ సిబ్బందిని నియమించాలని ఆయన సూచించారు. వీడియోకాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ ఓటర్ల జాబితాపై పలుసూచనలు చేశారు. జిల్లాలో ఉన్న ఫోటో సిమిలర్ ఎంట్రీలను ఆర్డీవోలు, తహసీల్దార్లు ప్రత్యేకంగా పరిశీలించాలని, అర్హులైన వారికి ఓటుహక్కు కల్పించాలని తెలిపారు. ఓటరుజాబితా నుంచి తొలగించిన పేర్ల వివరాలు మరోసారి పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేర డాక్యుమెంట్లు, సంతకాలు ఉన్నాయో లేవో తనిఖీ చేయాలని కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికారులను, తహసీల్దార్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాలకుర్తి ఈఆర్వో ప్రఫుల్‌దేశాయ్, జనగామ ఈఆర్వో సిహెచ్.మధుమోహన్, స్టేషన్‌ఘన్‌పూర్ ఈఆర్వో కృష్ణవేణి, ఎన్నికల విభాగం తహసీల్దార్ గంగాభవాని, డీటీ.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర విచారణతోనే ఓట్ల తొలగింపులు చేయాలి

## రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



**మహబూబాబాద్, ఏప్రిల్12, ప్రభాతవార్త**
ఓటుహక్కు తొలగింపులో ముందస్తుగా సమగ్ర విచారణ జరుపాలని, నిర్ధారణ చేసుకున్న తర్వాతనే తొలగింపుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఓటర్లజాబితా రూపకల్పనలో మార్పులు, చేర్పుల ప్రక్రియపై రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మరో అధికారి రవికిరణ్‌తో కలసి జిల్లా కలెక్టర్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటుహక్కు తొలగింపులో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌లను ఆదేశించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిచే క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, ఓటుహక్కు తొలగింపులో పూర్తిసమాచారం సేకరించిన తర్వాతనే ఓటుహక్కు తొలగింపు వాస్తవం అని నిర్ధారించుకున్న తర్వాతనే నిర్ణయం తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ నివేదిస్తూ ప్రతివారం అఖిలపక్ష పార్టీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి తొలగింపులపై నిర్ణయం తీసుకుంటామన్నారు. జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో కలిపి సుమారు 7వేల ధరఖాస్తులు ఉన్నాయని పరిశీలన కార్యక్రమం త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. ఈ వీడియెకాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, తహశీల్దార్లు, ఎన్నికల విభాగం సూపరింటెండేంట్ వి.రాఘవరెడ్డి, డి.టి గణేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహం ఏర్పాటుకు కదిలిన అధికారులు

## ఎన్‌హెచ్ అధికారులపై కలెక్టర్ సీరియస్

## 'వార్త' ప్రభావం



**గూడూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**
భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. గూడూరు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు వెడల్పు పనుల నేపథ్యంలో మూడేళ్ల క్రితం తొలిగించి బస్టాండ్‌లో పడేసి ఉంచిన దుస్థితిపై బుధవారం 'వార్త' ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. అర్థాంతరంగా రోడ్డు వెడల్పు పనులు నిలిచిపోగా విగ్రహ పునః ప్రతిష్టపై కూడా ఎన్‌హెచ్ అధికారులు ఇంతకాలంగా ధృష్టి సారించని పరిస్థితిలో అంబేద్కర్ విగ్రహాన్ని పట్టించుకున్నవారు లేకుండా పోయారు. ఈ వ్యవహారంపై బుధవారం 'అంబేద్కర్ విగ్రహంపై నిర్లక్ష్యం' అన్న శీర్షికన 'వార్త'లో కథనం ప్రచురితం కాగా దీనిపై జిల్లా కలెక్టర్ సీరియస్‌గా స్పందించినట్లు తెలిసింది. ఎన్‌హెచ్ అధికారులతో పాటు స్థానిక అధికారులతో మాట్లాడిన కలెక్టర్ వెంటనే విగ్రహ ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు సమాచారం. దీంతో స్థానిక తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎన్‌హెచ్ ఎఇ మదన్‌లు హుటాహుటిన విగ్రహ ప్రతిష్టకు స్థల పరిశీలన చేసారు. స్థానిక సర్పంచ్ రమేష్‌నాయక్, ఎంపిటిసి కత్తి స్వామి, అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధుల సూచనల మేరకు గతంలో అంబేద్కర్ విగ్రహం పెట్టిన చోటనే తిరిగి గద్దె నిర్మాణం కొరకు వెంటనే పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు సింగుడాల వీరస్వామి, చీదురు వెంకన్నలు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ పాత విగ్రహం కొంతమేర శిథిల దశకు చేరుతున్న క్రమంలో దానికి బదులుగా కొత్త విగ్రహం ఏర్పాటుకు ఎన్‌హెచ్ అధికారులు సమ్మతించినట్లు తెలిపారు. పాత విగ్రహాన్ని బస్టాండ్ ప్రాంగణం నుండి తరలించి వేరే చోట ప్రతిష్టిస్తామని తెలిపారు. బస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు చర్యలు చేపట్టిన అధికారులకు, కథనం ప్రచురించిన 'వార్త' దినపత్రికకు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.